




Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్








శనివారం, 20 జూలై 2024 | విజయవాడ | సంపుటి 1 | సంచిక 43 | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





# ఎయిర్‌వేస్‌కు 'క్లౌడ్' ముప్పు..!

- విమానయానానికి సాంకేతిక సమస్య
- గన్నవరం ఎయిర్పోర్టు లో సేవా లోపాలు..
- ప్రపంచ వ్యాప్తంగా ఇదే తరహా సమస్య
- విమానాశ్రయం నుంచి రాకపోకలు ఆలస్యం..
- మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాంకే తిక లోపం వల్ల హై అలర్ట్
- నిలిచిపోయిన సర్వర్లు..

సూర్యవాస్తవం, ప్రత్యేక ప్రతినిధి విజయవాడ:

ప్రపంచ వ్యాప్తంగా విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం చోటు చేకుంది. మైక్రోసాఫ్ట్ క్లౌడ్ సాఫ్ట్వేర్ లో అనూహ్య మైన సాంకేతిక సమస్య తల ఎత్తింది. దీంతో పలు విమాన సర్వీ సులు ఆలస్యం గా నడుస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లోని ఎయిర్ పోర్టులో టెక్నికల్ హై ఎలర్ట్ ప్రకటించారు. ప్రయాణీకుల బోర్డింగ్ ప్రాసులపై, మాన్యువల్ గా రాసి ఎయిర్ పోర్టు అధికారులు కొంతలో కొంత పరిస్థితిని చక్క దిద్దు తున్నారు.. గన్నవరం ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఏకే లక్ష్మీ కాంత్ రెడ్డి ఈ విషయమై స్థానిక మీడియాతో శు క్రవారం మాట్లాడుతూ.. ' క్లౌడ్' టెక్నోలజీలో ఆకస్మి కంగా, ప్రపంచ వ్యాప్తంగా ఈ సమస్య తలె త్తిందన్నారు. ఈ ప్రభావం గన్నవరం ఎయిర్ పోర్ట్ పై కూడా పడిందని పేర్కొన్నారు. ప్రధానంగా ఈ సమస్య

మిగతా 2లో..

# ఈనెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు

–పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి

**రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు, శాసన సభాపతి సిహెచ్.అయ్యన్నపాత్రుడు**

అమరావతి, 19 జూలై:

ఈనెల 22వ తేదీ నుండి జరగనున్నఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ సమావేశాలు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు,శాసన సభాపతి సిహెచ్.అయ్యన్న పాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్థు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్ శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈసందర్భంగా రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు మరియు కొంతమంది శాసన మండలి సభ్యులు హాజరు కానున్ననేపథ్యంలో

మిగతా 2లో..



# 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన

## పేదరికంలేని సమాజంకోసం కృషి

### చంద్రబాబుతో నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం భేటీ



అమరావతి,జూలై19(సూర్యవాస్తవం):

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు వేగంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రయోజనాల కోసం పలుమార్లు ఢిల్లీ పెద్దలను కలిశారు. అలాగే ఏపీ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తాజాగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వికసిత్ భారత్ తరహాలోనే ఇది ఉండనుంది. దాంట్లో భాగస్వామ్య మయ్యేలా 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రెండ్రోజుల క్రితం ఢిల్లీ పర్యటనలో భాగంగా విజన్ డాక్యుమెంటుపై

మిగతా 2లో..

## నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

రొట్టెల పండుగకు వచ్చిన వారితో జూమ్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని భక్తులను కోరిన చంద్రబాబు

అమరావతి,జూలై19(సూర్యవాస్తవం):

అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే నెల్లూరు రొట్టెల పండుగ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా, వైభవంగా నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గాలో ప్రార్థనల నిర్మాణాలకు రూ. 5 కోట్లు మంజూరు చేసిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆన్లైన్ విధానం ద్వారా రొట్టెల పండుగకు వచ్చిన భక్తులు, స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులతో సీఎం మాట్లాడారు.

మిగతా 2లో..





## జస్టిస్ ఎవి రవీంద్రబాబు సేవలు ప్రసంశనీయం

హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

సూర్యవాస్తవం,ప్రతినిధి,

అమరావతి, జులై 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా జస్టిస్ ఎవి రవీంద్రబాబు అందించిన సేవలు ప్రసంశ నీయమైనవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ ఎవి రవీంద్రబాబు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

మిగతా 2లో..

# ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా రక్షణ కరవు

- వినుకొండలో వైఎస్ జగన్ పర్యటన
- హత్యకు గురైన రషీద్ కుటుంబానికి పరామర్శ
- అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ
- ఏపిలో పెరిగిన హత్యలు, దాడులు, అకృత్యాలు
- వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం
- ప్రత్యర్థులను వేధించేందుకే అధికార యంత్రాంగం
- 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్‌కు పోస్టింగ్ లేదు
- ప్రధాని మోడీకి వైఎస్ జగన్ సంచలన లేఖ
- జగన్ లేఖపై రాజకీయ దుమారం


- వినుకొండలో వైఎస్ జగన్ పర్యటన
- హత్యకు గురైన రషీద్ కుటుంబానికి పరామర్శ
- అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ




అమరావతి,జూలై19(సూర్యవాస్తవం):

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారినప్పటి నుంచి హత్యలు, దాడులు, అకృత్యాలు పెరిగిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వైసీపీ అధ్యక్షుడు లేఖ రాశారు. ఇప్పుడీ లేఖపై సర్వత్రా చర్చ జరుగుతోంది. పాలన కోసం వినియోగించాల్సిన అధికార యంత్రాగాన్ని ప్రత్యర్థులను వేధించడానికి వాడుతున్నారని అందులో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యంత్రాంగాన్ని పూర్తిగా రాజకీయ వేధింపుల కోసం వాడుతున్నారని ఫిర్యాదు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నడి రోడ్డుపై ఓ యువకుడు హత్య

మిగతా 2లో..

## అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

### విశాఖ జిల్లాను వదలని వర్షాలు

- తెలంగాణలో పలు జిల్లాల్లో భారీగా వానలు
- వాయుగుండంగా బలపడిన అల్పపీడనం
- పూరీ సమీపంలో తీరం దాటే అవకాశం
- కోస్తాంధ్రలో పిడుగులతో వర్షాలు పడే ఛాన్స్
- అల్పపీడనంతో కలెక్టర్లతో సిఎం బాబు సమీక్ష
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సూచన
- సిఎం ఆదేశాలతో సిబ్బందిని అప్రమత్తం చేసిన అనిత



హైదరాబాద్/విశాఖపట్టణం, జూలై19(సూర్యవాస్తవం):

తీవ్ర అల్పపీడనం వాయవ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళా ఖాతం ప్రాంతంలో వాయుగుండంగా కేంద్రీ కృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 24 గంటల్లో ఒడిశాలో తీరం దాటే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని పేర్కొంది. వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని, తెలంగాణపై దీని ప్రభావం ఇవాళ, రేపు ఎక్కువగా ఉంటుందని ప్రకటించింది. విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య, తూర్పు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్

మిగతా 7లో..

## ఢిల్లీలో ధర్నాకి వై.ఎస్ జగన్ పిలుపు

- పార్టీలోని ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో ధర్నా
- హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శ
- ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారంటూ మండిపాటు

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):

వైసీపీ అధినేత జగన్ వినుకొండకు చేరుకున్నారు. హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని పరామర్శించారు. అతని కుటుంబ సభ్యులను ఓదార్చి.. ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా జాతీయ మీడియా(ఇండియా టుడే)తో మాట్లాడిన జగన్%ా% ఏపీలో జరుగుతున్న దాడులపై ప్రధాని మోదీతో పాటు పలువురిని కలుస్తామన్నారు. పార్టీలోని ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చే బుధవారం ఢిల్లీలో ధర్నా చేస్తామని ప్రకటించారు. వినుకొండలో మాట్లాడిన జగన్... రాష్ట్రంలో ఆటవిక పాలన సాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో లా అండ్ అర్డర్ లేదన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పోలీసులు పూర్తిగా ప్రేక్షక పాత్రను పోషిస్తున్నారని దుయ్యబట్టారు. దొంగ కేసులు నమోదు చేస్తున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ 45 రోజుల టీడీపీ పాలనలో ఏకంగా 36 రాజీకీయ హత్యలు జరిగాయి. 300కుపైగా హత్యాయత్నాలు

మిగతా 2లో..



## ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌కు డాక్టరేట్

మద్రాస్ ఐఐటి నుంచి పట్టా అందుకున్న శాస్త్రవేత్త

చెన్నై,జూలై19(సూర్యవాస్తవం):

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మద్రాస్ ఐఐటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. శుక్రవారం ఐఐటీ మద్రాస్‌లో జరిగిన 61వ స్నాతకోత్సవంలో మెకానికల్

మిగతా 2లో..

## తెలుగు నాడు హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భరోసా

రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగరాజు.

బంగారుపాళ్యం సూర్య వాస్తవం న్యూస్ జూలై 19.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం బంగారుపాలెం మండలంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం నిర్వహించిన తెలుగు నాడు మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతం చేయుటకై రాష్ట్ర ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం పోరాడతామని నాగరాజు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ పెరామెడికల్ ఆఫీసర్స్ మణి శరత్ కుమార్ లు మాట్లాడుతూ,చిత్తూరు జిల్లాలో ప్రతి మండలంలో ఉన్నటువంటి సమస్యలను

మిగతా 2లో..



## జగన్‌కు తగిన భద్రత కల్పించాం

**వాహనాలను కూడా అందించాం**

**విమర్శలకు ప్రభుత్వ వివరణ**

అమరావతి,జూలై19 (సూర్యవాస్తవం):

కండిషన్‌లో లేని వాహనాలు ఇచ్చారని, భద్రత తగ్గించారని మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పుబట్టింది. జగన్‌కు ప్రస్తుతం జడ్‌ప్లస్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసుశాఖ నిర్ధరించింది. వాహనం ఫిట్‌నెస్‌పై వైకాపా చేస్తున్న ఆరోపణలను

మిగతా 2లో..

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

న్యూఢిల్లీ,జూలై19(సూర్యవాస్తవం):

ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు.

మిగతా 2లో..



Truth of News
సూర్య
http://www.suryavastavam.in
వాస్తవం





# ఎయిర్‌వేస్‌కు 'క్లౌడ్' ముప్పు..!

మొదటిపేజీ తరువాయి..

' ఇండిగో ఫ్లయిట్ రాకపోకల సమాచారాన్ని ప్రభా వితం చేసినట్లు తెలు స్తోంది. ఎయిర్ ఇండియా విమానాల సమాచారం ప్రస్తుతానికి సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తోంది..రోజకు ప్రతినిత్యం.. గన్నవరం నుండి 23 విమాన సర్వీసులు వివిధ ప్రదేశాలకు బయలుదేరి వెళ్తయని ఎయిర్ పోర్ట్ డైరక్టర్ మీడియాకు తెలిపారు. ఇప్పటి వరకు 13 విమాన సర్వీసులు గన్నవరం విమానా శ్రయం నుంచి బయలుదేరి వెళ్లాయని, ఆకస్మికంగా గుర్తించిన ఈ సమస్యవల్ల మిగతా విమాన సర్వీసులపై ప్రభావం పడుతుం ద్నన్నారు. ఈ కారణంగా గన్నవరం ఎయిర్ పోర్టునుంచి,7 విమాన సర్వీసులు ఆలస్యంగా బయలుదేరి వెళ్లాయని తెలిపారు.ఇదే ఆలస్యం సాయంత్రం వరకు కొనసాగితే విమానం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన చెందారు. క్లౌడ్ సర్వర్, మైక్రోసాఫ్ట్ సాంకేతిక లోపం వల్ల ఉదయం నుంచి కొన్ని విమాన సర్వీసులు ఆలస్యమవుతున్నాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాలలో విమాన సర్వీసులకు ఇదే పరిస్థితి నెలకొందని తెలిపారు.

ఇప్పటికే ఆన్లైన్లో బుకింగ్ చేసుకుని వస్తున్న విమానయాన ప్రయా ణికులకు, గన్నవరం ఎయిర్ పోర్టులో మాన్యు వల్ గా బోర్డింగ్ పాసులు ఇస్తున్నామని డైరెక్టర్ తెలిపారు. క్లౌడ్ సమస్య ఇంకా పరిష్కారం కాకపోవడంతో..గన్నవరం విమానాశ్రయంలో టికెట్ల కౌంటర్లో ప్రయాణికులకు టికెట్లు నిలిపివేసినట్లు తెలిపారు. ఇదే ప్రాబ్లం మరో రెండు మూడు రోజులు కొనసాగితే, విమాన సర్వీసులు నడపడం కష్టం అవుతుందని.., సర్వీసులు నిలి పివేయడం తప్ప మరొమార్గం ఉండ దన్నారు. క్లౌడ్ మైక్రో సాఫ్ట్ సాంకేతిక లోపం త్వరితగతిన పునరుద్దరణ జరుగు తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## తెలుగు నాడు హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి భరోసా

మొదటిపేజీ తరువాయి..

తెలుగు నాడు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎంఎల్ హెచ్పి లు సచివాలయ ఏఎన్ఎంలు ఆశలకు ఉద్యోగాల్లో ఉన్న సమస్యలను 143 జీవోను రద్దు చేసి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని నాగరాజు హామీ ఇచ్చారు. హెల్త్ అసిస్టెంట్లను ప్రస్తుతం పని చేస్తున్న వారిని రెగ్యులర్ చేయిస్తామని జీతాలు రానివారికి జీతాలు డిటిఏ నుండి విజయవాడ నుండి ఉత్తర్వులు పంపుతామని నాగరాజు హామీ ఇచ్చారు.త్వరలో జిల్లా తెలుగు నాడు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని డిప్యూటీ పెరామెడికల్ ఆఫీసర్స్ మణి శరత్ కుమార్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం మణి,సి హెచ్ ఓ రవి,పత్తికొండ పి.హెచ్.సి,ఆశ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ధర్నాకి వై.ఎస్ జగన్ పిలుపు

మొదటిపేజీ తరువాయి..

జరిగాయి. టీడీపీ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. 506 చోట్ల ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేశారు. 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. ఇవి కాక వెయ్యికి పైగా దౌర్జన్యాలు, దాడులు చేశారు" అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఏపీలో జరుగుతున్న రాజకీయ దాడులపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తామని జగన్ తెలిపారు. గవర్నర్ ప్రసంగాన్ని కూడా అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఇదే కాకుండా మంగళవారమే వైసీపీ నేతలు ఢిల్లీకి చేరుకొని బుధవారం ధర్నా చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రపతితో పాటు ప్రధాని మోదీ, అమిత్ షాను కలుస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని పరిస్థితులపై నివేదిస్తామని వివరించారు.

## సమస్యను పరిష్కరించాం... ఇలా చేయండి!: మైక్రోసాఫ్ట్

**విండోస్ సర్వీసుల్లో తలెత్తిన అంతరాయాన్ని పరిష్కరించినట్లు వెల్లడి**
**ఇది సైబర్ సెక్యూరిటీ దాడి కాదని స్పష్టీకరణ**
**క్రౌడ్ స్ట్రయిక్ సంస్థ ఇచ్చిన అప్ డేట్ కారణంగా ఎర్రర్ వచ్చినట్లు వెల్లడి**

విండోస్‌లో బ్లూ స్క్రీన్ ఎర్రర్ సమస్యను పరిష్కరించినట్లు మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. విండోస్ సర్వీసుల్లో తలెత్తిన అంతరాయాన్ని పరిష్కరించామని ఐటీ దిగ్గజం ప్రతినిధులు తెలిపారు. బ్లూ స్క్రీన్ ఎర్రర్ సమస్య సైబర్ సెక్యూరిటీ దాడి కాదని మైక్రోసాఫ్ట్ స్పష్టం చేసింది. క్రౌడ్ స్ట్రయిక్ సంస్థ ఇచ్చిన కొత్త అప్ డేట్ కారణంగా బ్లూ స్క్రీన్‌పై ఎర్రర్ వచ్చినట్లు తెలిపింది. క్రౌడ్ స్ట్రయిక్ అనేది ఓ సైబర్ సెక్యూరిటీ సంస్థ అని వెల్లడించింది. సమస్యను ఎలా పరిష్కరించాలో కూడా తెలిపింది. క్రౌడ్ స్ట్రైక్ డైరెక్టరీలో సీ-సీ00000291లి.%ంఎం% ఫైల్‌ను తొలగించాలని సూచించింది. సేఫ్ లేదా రికవరీ మోడ్‌లో ఓపెన్ చేయాలని పేర్కొంది. అప్పటికీ సమస్య పరిష్కారం కాకుంటే అలాంటి వారి కోసం అప్ డేట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది.

## జగన్‌కు తగిన భద్రత కల్పించాం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తోసిపుచ్చింది. జగన్‌కు కేటాయించిన వాహనం పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని కండిషన్ చూసిన తర్వాతే వీఐపీకి కేటాయించామని అధికారులు స్పష్టం చేశారు. సౌకర్యంగా లేదని జగన్ కారు దిగి.. వాహనం ఫిట్‌గా లేదని ప్రచారం చేయడం తగదంటున్నారు. జగన్ కారు దిగిన తర్వాత అదే కాన్వాయ్‌లో ఆ వాహనం వెళ్లిందని ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. జగన్ వెంట వచ్చిన వాహనాలు నిలిపివేశారనే ప్రచారాన్ని కొట్టిపారేశారు. ర్యాలీలు, సభలకు అనుమతి లేదని, జగన్ వెళ్లే పరామర్శ కార్యక్రమానికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామని ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రస్తుతం జగన్‌కు భదత్ర కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు

వందల ఏళ్లుగా ఒక పవిత్రమైన ప్రాంతంగా బారాషహీద్ దర్గా ఉందని అన్నారు. ఇక్కడ రొట్టెలు మార్చుకోవడం ద్వారా తమ కోరికలు నెరవేరుతాయని, కష్టాలు తీరుతాయని భక్తులు నమ్ముతారని అన్నారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత, శక్తి కారణంగా ఏడాదికి 10 నుంచి 15 లక్షల మంది రొట్టెల పండుగకు వస్తారని అన్నారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా....హిందువులు కూడా రొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చుకుంటారని అన్నారు. దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని...ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలా చూడాలని కోరుకుంటారని...అదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షల మంది ఎంతో నమ్మకంగా జరుపుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్థనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకురాగా....దాని కోసం రూ. 5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని రొట్టెల పండుగకు వచ్చిన భక్తులను సీఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని..దీని నుంచి బయట పడి సంపద సృష్టి జరగాలని సీఎం అన్నారు. సంపద సృష్టి జరిగితే...మళ్లీ ఆ ఫలాలు పేదలకు సంక్షేమం ద్వారా పంచవచ్చని అన్నారు. ఖజానా నిండేలా దేవుడిని ప్రార్థిస్తూ రొట్టెలు మార్చుకోవాలని నేతలను కోరిన సీఎం....ప్రభుత్వ ఆదాయం పెరిగితే తిరిగి దాన్ని ప్రజలపైనే ఖర్చుపెడతామని చెప్పారు. రొట్టెల పండుగను రానున్న రోజుల్లో మరింత పెద్ద పండుగగా, ఘనంగా చేసుకుందామని భక్తులతో అన్నారు. విజయవాడ నుంచి వచ్చిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు. తమ కోరికలు తీరడంతో తాము రొట్టెలు మార్చుకొవడానికి వచ్చామని ఆ మహిళలు చెప్పారు. భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, మంత్రులకు సీఎం సూచించారు.

## జస్టిస్ ఎవి రవీంద్రబాబు సేవలు ప్రసంశనీయం

మొదటిపేజీ తరువాయి..

ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ ఎవి రవీంద్రబాబు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. 1962లో పూర్వపు ప్రకాశం జిల్లా అద్దంకి మండలం తిమ్మాయపాలెం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన జస్టిస్ ఎవి రవీంద్రబాబు ప్రకాశం జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పిదప నెల్లూరు లోని విఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రం పూర్తి చేసి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ల్లో జూన్ 1988 లో న్యాయవాదిగా ఎన్రోల్ అయి చీరాల్లో శిక్షా స్మృతిలో లీడింగ్ లాయర్ అయిన లేటు ఎమ్.ఆర్.చౌధరి దగ్గర ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారన్నారు. తదుపరి వారి ప్రాక్టీసును అద్దంకి మార్చడం జరిగిందని, 1994 మే మాసంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ గా ఎంపికై పలు ప్రాంతాల్లో పనిచేసి, 2005 లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది, 2012 లో డిస్ట్రిక్టు అండ్ సివిల్ జడ్జిగా నియమించబడ్డారన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో డిశంబరు 2021 రిజిస్ట్రారు జనరల్ గా నియామకానికి ముందు ప్రిన్సిఫల్ డిస్ట్రిక్టు జడ్జిగా పనిచేస్తూ ఆగస్టు 2022 న ఈ హైకోర్టులో జడ్జిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా విశిష్ట సేవలందించారని ప్రశంసించారు. న్యాయ వృత్తిలో మూడు దశాబ్దాల పాటు సేవలు అందజేసిన వీరు ఎన్నో క్లిష్టమైన కేసులను ఎంతో సునాయాసంగా పరిష్కరించారన్నారు. చట్టాల అభివృద్ధితో పలు కమిటీల్లో సభ్యులుగా పరిపాలనా వ్యవస్థను మెరుగుపర్చడంలో ఎంతగానో దోహదపడ్డారని అభినందించారు. న్యాయ సేవలో ఎనలేని అనుభవాన్ని గడించిన వీరు న్యాయాధికారులకు, భవిష్యత్ తరాల న్యాయవాదులకు, విద్యార్థులకు సూచనలు, సలహాలు మరియు మార్గదర్శకం చేసేలా పలు కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. సిటింగ్ జడ్జిగా మాతో పనిచేసిన జస్టిస్ ఎ.వి.రవీంద్రబాబు మా కుటుంబ సభ్యులుగా ఎప్పటికీ మా హృదయాల్లో నిలిచిపోతారనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ ఎవి రవీంద్రబాబు మాట్లాడుతూ న్యాయమూర్తిగా తన కెరీర్ లో సహాయ సహాకారాలు అందించిన ప్రస్తుత ప్రధాన న్యాయ మూర్తితో పాటు పూర్వపు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయవాదులు,తన ఫేషీ అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బెంచ్ లో సిటింగ్ జడ్జిగా నేడే చివరి రోజు అవుతున్న నేపథ్యంలో తీపి చేదు భావోద్వేగానికి గురవుతున్నట్లు తెలిపారు. క్రింద స్థాయి నుండి ఈ స్థాయికి చేరుకుని మూడు







దశాబ్దాలకు పైబడి న్యాయ సేవలు అందజేసిన నా ప్రయాణం న్యాయ వ్యవస్థలో నేటితో ముగుస్తున్నదన్నారు. ఈ హైకోర్టుతో నా బంధం 2021 జనవరి నుండి ప్రారంభం అయి అత్యల్ప సమయంలోనే ముగుస్తున్నది అనే విషయం ఏ మాత్రం ప్రధానం కాదని, మనం ఎంత క్రమశిక్షణతో, అంకితభావంతో నాణ్యమైన తీర్పులు వెలువరించామనే విషయమే ఎంతో ప్రధామైనదన్నారు. నా తీర్పులకు సంబందించిన కేసుల్లో 90 శాతం కేసులు ఎంతో పోటీ తత్వంతో కూడుకున్నవని, అన్నిస్థాయి పరిశీలనల్లో ఈ తీర్పులు చెక్కుచెదరకుండా నిలబడినందుకు నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. న్యాయమూర్తిగా ఎన్నో క్లిష్టమైన కేసులకు సంతృప్తి కర స్థాయిలో తీర్పులు ఇవ్వడం జరిగిందని, తీర్పు ఫలితాలను ఆశించకుండా బార్ సభ్యులు ఎంత గానో సహరించారని, ఇది ఎంతో శుభపరిణామని అభినందించారు. పలు కారణాల వల్ల క్రిమినల్ కేసులు దీరకాలికంగా అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని, వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజాభివృద్ది అనేది శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహించడం వల్లే సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సి ఉందన్నారు. అడ్వొకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి మరియు అడిషనల్ సొలిసిటర్ జనరల్ తదితరులు మాట్లాడుతూ జస్టిస్ ఎవి రవీంద్రబాబు పలు క్రిమినల్ కేసుల్లో స్పష్టమైన తీర్పులు ఇవ్వడమే కాకుండా, సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబధించి అనేక అంశాల్లో చురుకైన పాత్రపోషించి న్యాయ వ్యవస్థకు మంచి సేవలు అందించారని కొనియాడారు.అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈవీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపిలు, ఎమ్మెల్యేలకు కూడా రక్షణ కరవు



మొదటిపేజీ తరువాయి..

ఉదంతాన్ని వివరించారు. ప్రజలతోపాటు అఖిల భారత సర్వీస్ ఉద్యోగులకు కూడా వేధింపులు తప్పడం లేదని ఇప్పటి వరకు దాదాపు 50 మందికిపైగా సివిల్స్ క్యాడర్ ఉద్యోగులకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని తెలిపారు. ప్రధాని మోదీకి గురువారం రాత్రి లేఖ రాసిన జగన్ అందులో ఏం ఫిర్యాదు చేశారంటే....' ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 31 మంది హత్యకు గురయ్యారు. 300 మందిపైగా వ్యక్తులపై హత్యాయత్నాలు జరిగాయి. ప్రభుత్వ వేధింపులు భరించలేక 35 మంది ఆత్మహత్యాయత్నం చేశారు. వెయ్యికిపైగా ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేశారు.

ముఖ్యంగా ఊళ్లలో టీడీపీ అరాచకాలు భరించలేక పాతికవేల కుటుంబాలు ఊరు విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాయి. రోజూ జరిగే దౌర్జన్యాలు, దోపిడీలు, దాడులు సరేసరి' అని లేఖలో వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీని టార్గెట్ చేసుకొని మాత్రమే పాలన సాగుతోంది. ప్రజలకు మేలు జరిగే పాలన అందివ్వడం లేదని ఆరోపించారు జగన్. రాజకీయాల్లో వైసీపీ అనే పార్టీ ఉండకూడదనే లక్ష్యంతోనే దాడులు దుర్మార్గాలు చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ పెద్దల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు అంతా ఏకమైన ఇదే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు నుంచే రెడ్‌బుక్ పేరుతో అధికారులను, ప్రత్యర్థులను బెదిరించారని ఇప్పుడు దాన్నేఅమలు చేస్తున్నారని ఆరోపించారు జగన్. చాలా ప్రాంతాల్లో రెడ్‌బుక్ హోర్డింగ్స్ పెట్టి మరీ దాడులు చేస్తున్నారని విమర్శించారు. దాడులు చేయాలని శ్రేణులకు సంకేతాలు ఇవ్వడం, అడ్డుకోవద్దని అధికారులకు సూచనలు రెండూ ఒకే సారి చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆంధప్రదేశ్‌లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరిగిన ఘర్షణలపై కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీలతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దిగజారుతున్నాయని ఇక్కడ వాస్తవ స్థితిగతులు వివరించేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని ప్రధానమంత్రిని జగన్ కోరారు. ఏపీలో రాజ్యాగబద్ద సంస్థలు సక్రమంగా పని చేయడం లేదని ప్రజలకు రక్షమ లేకుండా పోయిందని భయానక వాతావరణం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి నేటి వరకు వైసీపీ కార్యకర్తలతోపా ఓటు వేయని వారిపై, ఆస్తులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వైసీపీ తరపున పోటీ చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలకే రక్షణ లేకుండా పోయిందని వారిపై కూడా దాడులు జరుగుతున్నాయని వివరించారు. పుంగనూరులో మిథున్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి నివాసం వద్ద జరిగిన ఘటనలు ప్రధానమంత్రికి వివరించారు జగన్. ఇష్టానుసారంగా రెచ్చిపోతున్న టీడీపీ శ్రేణులను అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిశ్చేష్టులై ఉండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎంపీలకే రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజలపై దాడులు చిన్నారులపై అఘాయిత్యాలు నిత్యకృత్యమైపోతున్నాయని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో ఉన్మాదులు రెచ్చిపోయి ప్రత్యర్థులపై పగ సాధిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఏపీని విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో ఉత్తమంగా తీర్చిదిద్దామని... శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడామన్నారు జగన్. ఇప్పుడు హత్యలు, మానభంగాలు, కక్షపూరిత దాడులు తప్ప ప్రజలకు జరుగుతున్న మేలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినుకొండలో రెండు రోజుల కిందట దారుణ హత్యకు గురైన రషీద్ కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రషీద్ తల్లిదండ్రులు హత్యపై అనుమానాలు వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షల కారణంగా హత్యలు చేశారని చెబుతన్నారని.. కానీ రాజకీయ కక్షల కారణంగానే హత్య చేశారని రషీద్ తల్లి జగన్ దృష్టికి తీసుకెళ్లారు. హంతకుడు జిలానీ కాల్ రికార్డులు తీస్తే .. ఎవరెవరితో మాట్లాడారో స్పష్టత వస్తుందన్నారు. రషీద్ హత్య వెనుక కుట్ర ఉందని.. ప్రధాన నిందితుల పేర్లు ఎఫ్ఐఆర్‌లో లేవన్నారు. నిందితుడు జిలానీకి టీడీపీతో సంబంధాలు ఉన్నాయని ఆయుధం సరఫరా చేసిన వ్యక్తి పేరు చెప్పినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిందితుడు జిలానీ వెనుక టీడీపీ వాళ్లు ఉన్నారన్నారు. తన కొడుకును చంపిన వాళ్లను రోడ్డుపైనే ఉరి తీయాలి అని రషీద్ తల్లిదండ్రులు జగన్ ను కోరారు. టీడీపీ నేతలతో జిలానీ ఉన్న ఫొటోలను జగన్‌కు రషీద్ కుటుంబ సభ్యులు చూపించారు. 'హత్య వెనుక ఎవరున్నా వదలం. మీ కుటుంబానికి అండగా ఉంటాం' అని జగన్ వారికి ధైర్యం చెప్పారు. సుధాకరన్నకు ఫోన్ చేస్తే అన్నీ చూసుకుంటారని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏపీలో దారుణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పోలీసులు వారికి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. మోసపు మాటలతో అధికారంలోకి వచ్చారని.. ఇచ్చిన ఏ హామీని అమలు చేయడం లేదని రషీద్ కుటుంబసభ్యులతో జగన్ అన్నారు. ఉదయం పదొండు గంటల సమయంలో తాడేపల్లి నుంచి బయలుదేరిన వైసీపీ అధినేత సాయంత్రం ఐదు గంటల సమయంలో వినుకొండ చేరుకున్నారు. చాలా చోట్ల వైసీపీ నేతలు జన సమీకరణ చేసి.. రోడ్డు బలప్రదర్శన చేశారు. అదే సమయంలో వర్షం కూడా పడుతూండటంతో.. వాహన శ్రేణి నెమ్మదిగా సాగింది. మాజీ సీఎం హోదాలో ఉన్నందున జడ్ ప్లస్ సెక్యూరిటీని ప్రభుత్వం కల్పించింది. ఇందులో భాగంగా బు÷-లలెట్ ప్రూఫ్ వాహనాన్ని కేటాయించారు. అయితే జగన్ ఆ వాహనంలో ప్రయాణించలేదు. ప్రైవేటు వాహనంలో వెళ్లారు. ఆ వాహనం ఎక్కడ పడితే అక్కడ ఆగిపోయిందని వైసీపీనేతలు ప్రచారం చేశారు. కానీ అది అబద్దమని వాహన శ్రేణిలోనే బు÷-లలెట్ ప్రూఫ్ వాహనం ఉందని పోలీసులు ప్రకటన విడుదల చేశారు.

## 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన

మొదటిపేజీ తరువాయి..

నీతి అయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ బేరీతో ముఖ్యమంత్రి 3గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యంతో చంద్రబాబు సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా ఏపీ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరచాల్సిన ముఖ్యమైన అంశాలను ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు కలిశారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన



ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేస్తాం. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీపై ఆలోచన చేస్తున్నాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తాం. 15శాతం గ్రోత్ రేట్ సాధించడమే ఏపీ లక్ష్యం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేదల జీవనం మెరుగవుతుంది. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలి' అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..' పేదరికం లేని సమాజం, జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తాం. అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం చేస్తాం. ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నాం.

వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌లో రాష్ట్రస్థాయి నుంచి కుటుంబస్థాయి వరకు ప్రణాళికలు రూపొందిస్తాం. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తాం. అనుకున్న విధంగా గ్రోత్ రేట్ సాధిస్తే తలసరి ఆదాయం కూడా పెరిగి ప్రజల ఆర్థిక స్థితిగతులు మారతాయి. వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ముఖ్యంగా పేదరిక నిర్మూలన దిశగా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నాం. సంపద సృష్టి పాలసీలతో 2047 విజన్ డాక్యుమెంట్ ఉంటుంది' అని చెప్పారు.

## ఈనెల 22 నుండి అసెంబ్లీ సమావేశాలు

మొదటిపేజీ తరువాయి..

ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యురిటీ జోన్ అని కావున ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా,ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలగని రీతిలో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమోరాలు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యురిటీ,ఇతర బందోబస్తు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు,సిబ్బందిని నియమించడం జరుగుతుందని కావున వారికి సకాలంలో తాగునీరు,ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని శాసన మండలి అధ్యక్షులు కె.మోషేన్ రాజు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22నుండి అసెంబ్లీ సమావేశాలు సుమారు 5రోజుల పాటు జరిగే అవకాశం ఉందని కావున సమావేశాలు ప్రశాంతంగా సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లో ప్లేకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు.అంతేగాక గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలని అన్నారు.ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు,9మంది శాసన మండలి సభ్యులు రానున్నారని కావున వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ఆదేశించారు.అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి,మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.భద్రత విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులను శాసన సభాపతి అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. ఈసమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాంతి భద్రతల ఐజి శ్రీకాంత్,గుంటూర్ రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి,గుంటూర్ ఎస్పి సతీష్ కుమార్,ఎస్పిఎఫ్ ఎస్పి యం.శంకర్ రావు, గుంటూరు అదనపు ఎస్పి శ్రీనివాసరావు, విజయవాడ డిసిపి చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యురిటీ అధికారి కె.కృష్ణమూర్తి,భద్రయ్య తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్‌కు డాక్టరేట్

మొదటిపేజీ తరువాయి..

ఇంజినీరింగ్ విభాగంలో ఆయన డాక్టరేట్‌ను పొందారు. 60ఏళ్ల వయసులో ఆయన పీహెచ్‌డీ పట్టా అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ... మద్రాస్ ఐఐటీ వంటి ప్రతిష్మాత్మక సంస్థ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఒక ప్లలెటూరిలో పుట్టి పెరిగిన నేను టాపర్ అయినప్పటికీ ఐఐటీ ప్రవేశ పరీక్ష రాసే ధైర్యం కూడా చేయలేదు. ఇక్కడి నుంచి గ్రాడ్యుయేషన్ చేయాలనే కోరిక మాత్ర ఉండేది. ఆ కల ఇప్పుడు నెరవేరింది. గతంలో ఐఐటీ- బెంగళూరు నుంచి మాస్టర్స్ డిగ్రీ అందుకున్నా. విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడే నా జీవితంలో సాధించాల్సిన విషయాలపై శ్రద్ధ పెట్టాలని, వాటిని నెరవేర్చుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలని నిర్ణయించు కున్నాను' అని సోమనాథ్ తెలిపారు. కేరళలోని అళెప్పి జిల్లాలో జన్మించిన సోమనాథ్.. అదే జిల్లాలో ఆరూర్‌లోని సెయింట్ ఆగస్టిన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యను అభ్యసించారు. ఆ తర్వాత కొల్లంలోని టీకేఎం కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఇస్రో ఛైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతిష్మాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం ఆయన సారథ్యంలోనే జరిగింది.

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి.. మరో ట్రాష్

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు.

## తెలంగాణ, ఛత్తీస్ ఘడ్, సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్: మావోయిస్టు మృతి

కొత్తగూడెం:జులై 19
తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భద్రతాబలగా, మావోయిస్టులకు మధ్య ఈరోజు ఉదయం నుండి ఎదురు కాల్పులు కొన సాగున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో కొందరు మావోయిస్టులు మరణించి నట్లు తెలుస్తుంది,ఆ ప్రాంతంలో ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నదని పోలీస్ అధికారులు తెలిపారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధ సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతిచెందినట్లుతెలిసింది. దీనికి సంబంధించి పూర్తివివరాలు తెలియాల్సి ఉన్నది.

## కబ్జాకాండతో విశాఖను చిగురుటాకులా వణికించారు: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, సూర్యవాస్తవం
ఎన్నికల్లో ప్రజలు ఛీకొట్టినా వైకాపా నాయకులు ఇంకా మారలేదని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్లో 6 నెలల నుంచి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ వ్యవహారంపై ఆ పార్టీ నేతలు చెప్పేవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. అధికారం అండతో కబ్జాకాండతో విశాఖ నగరాన్ని చిగురుటాకులా వణికించిన చరిత్ర వైకాపాదని విమర్శించారు. ఎర్రమట్టి దిబ్బల వద్ద పనులు జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే ఆపించామని.. బాధ్యులపై చర్యలు తీసుకున్నామని గంటా తెలిపారు. నిజాల నిగ్గు తేల్చడానికి విచారణ కమిటీ నియమించామని.. కానీ మీరేం చేశారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ మొద్దు నిద్ర నటించారని మండిపడ్డారు. పనులు ఆపిన తమపై బురద చల్లడం వైకాపా నేతల కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఎర్రమట్టి దిబ్బల దగ్గర తవ్వకాలు ఎప్పటి నుంచి జరుగుతున్నాయో వినాలంటూ భీమిలి కో ఆపరేటివ్ ఎయిడెడ్ సొసైటీ కార్యదర్శి సూరిబాబు మాట్లాడిన వీడియోను గంటా శ్రీనివాసరావు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నకిలీ చలాన్ స్కామ్ కేసు..

ఛార్జిషీట్ సిద్ధం చేసిన బెజవాడ పోలీసులు..
2021లో రిజిస్ట్రేషన్ శాఖలో నకిలీ చలాన్ల కుంభకోణం.

బెజవాడ, సూర్యవాస్తవం
రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నకిలీ చలాన్ స్కామ్ కేసులో ఛార్జిషీట్ సిద్ధం చేశారు బెజవాడ పోలీసులు.. 2021లో రిజిస్ట్రేషన్ శాఖలో నకిలీ చలాన్ల కుంభకోణం వెలుగుచూసిన విషయం విదితమే కాగా.. సర్టిఫైడ్ కాపీల లావాదేవీల కోసం పటమట సబ్ రిజిస్ట్రార్ కి నోటీసులు ఇచ్చారు బెజవాడ పోలీసులు.. దీంతో.. పటమట సబ్ రిజిస్ట్రార్ ససంబంధిత కాపీలు




అందించారు.. ఇంకా నలుగురు నిందితులు డబ్బులు తిరిగి చెల్లించాల్సి ఉందని బెజవాడ పోలీసులు చెబుతున్నారు.. బెజవాడ పరిధిలోనే 2 కేసుల్లో సుమారు 80 మంది వరకు నిందితులుగా చేర్చారు పోలీసులు.. బెజవాడలో పటమట, గాంధీనగర్, నున్న, గుణదల రిజిస్ట్రార్ కార్యాలయాల్లో భారీగా స్కాం జరిగినట్టు విచారణలో గుర్తించారు.. కాగా, నకిలీ చలాన్లతో ఏపీ ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన ఘటనలు అప్పట్లో కలకలం సృష్టించిన విషయం విదితమే.. నకిలీ చలాన్ల కుంభకోణం వెలుగుచూసిన తర్వాత రాష్ట్రంలో అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆన్ లైన్ ద్వారా అప్ లోడ్ చేసిన చలాన్లపై పరిశీలన కూడా జరిగింది.. 2020 జనవరి నుంచి అప్ లోడ్ చేసిన చలాన్ల తనిఖీల్లో మోసాలు బయటపడ్డాయి.. ఇక, 2021 జనవరి నుంచి నకిలీ చలాన్లతో మోసం జరిగినట్లు గుర్తించారు పోలీసులు.

## డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలి

కార్పొరేషన్ అధికారులకు సుజనా చౌదరి ఆదేశాలు

విజయవాడ పశ్చిమ, జులై 19.
వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గత మూడు



రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీల్లో నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని సుజనా చౌదరి పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏ విధంగా ఉందో క్షుణ్ణంగా తెలుసుకోవాలని పారిశుద్ధ్య అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసుకుంటూ సమన్వయంతో వ్యవహరించాలన్నారు. 39 డివిజన్ లో జోనల్ కమిషనర్ కీర్తనతో సుజనా చౌదరి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేగళ్ల లక్ష్మణరావు విద్యాధరపురం ప్రాంతంలో పర్యటించారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించారు. సమస్యలపై సత్వరమే చర్యలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

విజయవాడ పశ్చిమ, జులై 19.



మీడియా సంస్థల యాజమాన్యాలు, జర్నలిస్టుల పట్ల రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేసిన బెదిరింపు వ్యాఖ్యలను నిరసిస్తూ.. మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శాంతియుత నిరసన తెలిపారు. విజయసాయిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మీడియా మిత్రులు చేసిన నిరసనకు వివిధ రాజకీయపక్షాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు. నిరసన అనంతరం ఎస్పీ గంగాధరరావును కలిసి వినతిపత్రం అందజేశారు.

## ప్రధానికి లేఖ రాసేముందు మీ అరాచకాలు గుర్తుకురాలేదా?

– వైఎస్సార్సీపీ నేతలకు పురందేశ్వరి చురకలు
ప్రధానికి లేఖ రాసిన వైఎస్సార్సీపీ నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి

సూర్యవాస్తవం, రాజమహేంద్రవరం:–
ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రధానికి లేఖ రాసే ముందు ఇవన్నీ గుర్తుకురాలేదా అని పురందేశ్వరి ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ తమ ఐదేళ్ల పాలనలో సాగించిన అరాచకాలపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు, రాజమ హేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు సుమారు 200 మంది పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. అనంతపురం, ప్రకాశం, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాలకు చెందిన ముఖ్య మైన నాయకులు పార్టీలో చేరడం ఆహ్వానించదగిన పరిణామంగా పేర్కొన్నారు.
ప్రధాని మోదీపై ప్రజలకు ఉన్న నమ్మకంతోనే ఎన్డీయేకి మూడోసారి విజయం ఇచ్చారని.. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం పార్టీకి ముఖ్యమని అన్నారు. సబ్ కా సాత్, సబ్ వికాస్ నినాదాన్ని కార్యాచరణలో పెడుతున్నామని చెప్పారు. ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో నెల్లూరులో బీజేపీ మహిళా నేతపై జరిగిన దాడి వంటి విషయాలు ప్రధానికి లేఖ రాసే ముందు వైఎస్సార్సీపీ నేతలకు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ పట్ల అప్పటి ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఎవరూ మరువలేనిదన్నారు. ప్రజాహిత పాలనను రాష్ట్రంలో చంద్రబాబు అందిస్తారని భావిస్తున్నామని పురందేశ్వరి అన్నారు. జగన్ పాలనలో జరిగిన దారుణాలపై వైఎస్సార్సీపీ ఎప్పుడూ స్పందించలేదని, ప్రధానికి లేఖ రాయడం కాదు.. రాసిన వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి అన్ని విధాల కేంద్ర



ప్రభుత్వం సహకారం అందించిందనడానికి మెడ్ టెక్ ఓ ఉదాహరణగా పేర్కొన్నారు. మాజీ మంత్రి పేర్ని నాని, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల జరుగుతున్న దాడులు చాలా హేయమైనవిగా అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున– విషజ్వరాలు ప్రబలకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పురందేశ్వరి విజ్ఞప్తి చేశారు.

## మోసగాడ్ని పట్టిస్తే ... వదిలేశారు..

–ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన రాజమండ్రి వ్యక్తి
–ఆరు నెలలుగా ఎవరికి కనబడని వైనం
– చివరకు బాధితులే పట్టుకుని పట్టాభిపురం స్టేషన్లో అప్పగింత
బాధితులు లేని సమయంలో నిందితుడిని వదిలివేసిన పోలీసులు

సూర్యవాస్తవం, ప్రతినిధి అమరావతి, గుంటూరు:–
మీకు ఉద్యోగాలు ఇప్పిస్తాననంటూ ఎంతో మంది యువకులను మోసం చేసిన వ్యక్తి కొంతకాలంగా తప్పించు కుని తిరుగుతు న్నాడు. చివరకు బాధితులే నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్ప గించారు. కానీ పోలీ సులు అతనిని వదిలి వేసిన సంఘటన గుం టూరు నగరంలో చోటుచేసుకుంది. బాధిత యువకులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన కోమల్ కొంత మంది యువకులను ఉద్యోగాలు ఇప్పి స్తానంటూ నమ్మ బలికి మోసం చేశాడు. తనకు ఎంతో మంది పెద్ద లతో పరిచయాలు ఉన్నా యంటూ వారిని నమ్మించి గుంటూరుకు చెందిన సుమారు ముగ్గురు యువకుల వద్ద రూ.12 నుంచి రూ.14 లక్షల వరకు పలు దఫాలుగా తీసు కున్నాడు. గత ఆరు నెలల నుండి డబ్బులు తీసుకున్న కోమల్ కనిపించకపోవడంతో డబ్బు చెల్లించిన యువ కులు నిందితుడి కోసం వెతుకులాట ప్రారంభిం చారు. ఎట్టకేలకు ఈనెల 17వ తేదీన విజయ వాడలో పట్టుకున్నారు. డబ్బులు చెల్లించిన వారు విద్యానగర్కు చెందిన యువకులు కావడంతో సదరు మోసం చేసిన కోమల్ను పట్టాభిపురం స్టేషన్కు తీసుకొచ్చి అప్ప జెప్పారు. ఎస్సై శరత్ చంద్ర సానుకూలంగా స్పందించి సమస్య పరి ష్కరించేందుకు దృష్టి సారించారు. 17వ తేదీ రాత్రి నిందితుడికి తీసుకెళ్లగా మరుసటి రోజు ఉదయం తీసు కురావాలని యువకులకు పోలీసులు సూచించారు. దీంతో ఉదయం యువ కులు కోమల్ ను తీసుకుని పట్టాభిపురం స్టేషన్కు తీసుకెళ్లారు. స్టేషన్లో ఉ న్న ఒక కానిస్టేబుల్కు అప్పజెప్పి యువకులు స్టేషన్ బయటే సీఐ కోసం ఎదురు చూస్తున్నారు. బాధితుల వద్ద ఉన్న నిం దితుడి ఫోన్ కూడా కానిస్టేబుల్ వారిని బెదిరించి తీసుకుని నిందితుడికి అప్పజెప్పాడు. అతనికి స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఏఎస్సై కూడా వత్తాసు పలికాడు.
ఈ క్రమంలో ఫోన్ తీసుకున్న ఆరోపణలు ఎదుర్కొంటున్న కోమల్ను కానిస్టే బుల్ పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో మెల్లిగా అతను అక్కడి నుండి ఉ డాయించాడు.
ఇదే విష యాన్ని వెస్ట్ సబ్ డివిజన్ డీఎస్పీ మహేష్, పట్టాభిపురం సీఐ శరత్ చంద్ర దృష్టికి తీసుకెళ్లడంతో కానిస్టేబుల్, ఏఎస్సైలను ప్రశ్నించగా నీళ్లు నులిమిలారు. ఎట్టకేలకు ఉద్యోగాలు ఇప్పి స్తామని యువకులను మోసం చేసిన వ్యక్తి యథే చ్ఛగా పరారై స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీనిపై ఉన్నతాధికారులు విచారించి నిందితుడిని పట్టు కోవడంతోపాటు, అతనిని సహకరించిన కానిస్టే బుల్, ఏఎస్సైలపై చర్యలు తీసుకోవాలని యువకులు కోరుతున్నారు.

## ఒరిజినల్ బ్రాండ్ కరెంట్ వైర్ల పేరుతో డూప్లికేట్ వైర్ల అమ్మకం

అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో డూప్లికేట్ ఎలక్ట్రిక్ వైర్ల విక్రయాల గోడౌన్‌పై పోలీసుల దాడి ..
స్వాధీనం చేసుకున్న భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ కేబుల్స్ విలువ 77 లక్షలు

హైదారాబాద్ :
కమీషనర్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ జోన్ బృందం, కాపీ రైట్ అథెంటికేషన్ ఫీల్డ్ ఏజెంట్లు మరియు విశ్వసనీయ సమాచారంపై బృందంతో కలిసి అఫ్జల్‌గంజ్ పీఎస్ పరిధిలోని జాంబాగ్‌లోని పూసలబస్తీలోని హెచ్.నెం.5–1–141/1 వద్ద ఉన్న గోడౌన్‌పై దాడి చేసి పట్టుకున్నారు. డూప్లికేట్ ఎలక్ట్రిక్ కేబుల్ వైర్లు, ఖాళీ కార్టన్ బాక్స్‌లు/ప్యాకింగ్ బాక్స్, ఫినోలెక్స్, వి.గార్డ్, పాలీక్యాబ్, యాంకర్, గోల్డ్‌మెడల్, జిఎం కంపే మొదలైన ప్రముఖ కంపెనీలకు చెందిన హోలోగ్రామ్‌లను ఢిల్లీ, గుజరాత్‌ల నుంచి అక్రమంగా కొనుగోలు చేసిన దయారామ్ చౌదరిపై ఒక నిందితుడు. తద్వారా అమాయక కస్టమర్లను తప్పుదారి పట్టించి, అవి బ్రాండెడ్ కంపెనీల ఒరిజినల్ ప్రొడక్ట్స్ అని నమ్మేలా చేస్తుంది. ప్రజలు బ్రాండ్‌ను దాని భద్రతా లక్షణాల కోసం విశ్వసిస్తారు.

పట్టుబడిన నిందితుల వివరాలు:
దయారామ్ చౌదరి %హా/శీ%: జెరామ్‌జీచౌదరి, వయస్సు: 21 సంవత్సరాలు, %హాఎఎ%. వ్యాపారం %=/శీ%. అఫ్జల్‌గంజ్, హైదరాబాద్ స్వాధీనం చేసుకున్న ప్రముఖ కంపెనీల డూప్లికేట్ ఎలక్ట్రిక్ వైర్లు:– రూ. 77,00,000/– సుమారు
1) ఫినోలెక్స్ వైర్ –865 బండిల్స్
2) %ఎ.+ఋతీం% వైర్– 311 బండిల్స్
3) పాలీక్యాబ్ వైర్ – 465 బండిల్స్
4) యాంకర్ వైర్–453 బండిల్స్
5) గోల్డ్‌మెడల్ వైర్– 615 బండిల్స్
6) %+.వీ% కంపెనీ వైర్– 366 బండిల్
7) ఖాళీ పెట్టెలు – 4190 (డూప్లికేట్ వైర్లను ప్యాకింగ్ చేయడానికి)
8) ప్యాకింగ్ మెటీరియల్, స్టిక్కర్లు మొదలైనవి.

కేసు వాస్తవాలు :–
విచారణలో దయారామ్ చౌదరి తాను రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవాడినని ఐదేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చానని తెలిపాడు. అతను నరేందర్ చౌదరి అనే తన సొంత బావతో కలిసి అఫ్జల్‌గంజ్‌లోని గౌలిగూడ సమీపంలో ఎలక్ట్రిక్ వస్తువుల విక్రయ దుకాణం పేరు %డ% పవన్ ఎంటర్‌ప్రైజెస్‌గా స్టైల్‌ను నడుపుతున్నాడు. వారి కొద్దిపాటి సంపాదన వారి దుకాణం ద్వారా సరిపోదు మరియు చట్టవిరుద్ధంగా సులభంగా డబ్బు సంపాదించడానికి పథకం వేసింది. ఈ ప్రక్రియలో వారు ఢిల్లీ, గుజరాత్ నుండి తెలిసిన మూలాల ద్వారా ప్రముఖ ఎలక్ట్రిక్ కేబుల్ తయారీదారుల బ్రాండ్ కేబుల్స్ యొక్క నకిలీ కేబుల్ వైర్లు, బాక్స్‌లు, హోలోగ్రామ్‌లు మరియు సీరియల్ నంబర్‌లను సేకరించడం ప్రారంభించారు మరియు వారు తమ పైన ఉన్న గోడౌన్‌లో డూప్లికేట్ మెటీరియల్, ఖాళీ బాక్స్‌ల నిల్వను సేకరించారు. తరువాత వివిధ గేజ్‌ల డూప్లికేట్ మెటీరియల్ అంటే 1.0 మిమీ, 1.5 మిమీ, 2.5 మిమీ, 4.0 మిమీ మొదలైనవి ప్యాకింగ్ చేయబడుతున్నాయి, ప్రముఖ కంపెనీ ప్రింటెడ్ బాక్సుల్లోకి సీల్ చేయడం ద్వారా చాలా మంది బిల్డర్లు, హోల్‌సేల్ మరియు రిటైల్ షాపులకు సరఫరా చేస్తున్నారు మరియు వాటిని వినియోగదారులకు కూడా విక్రయిస్తున్నారు. అధిక ధర కోసం మార్కెట్ మరియు అక్రమంగా సులభంగా డబ్బు సంపాదించారు. ప్రజలు బ్రాండ్‌ను దాని భద్రతా లక్షణాల కోసం విశ్వసిస్తారు. ఈ కేసులో మరో యజమాని నరేందర్ చౌదరి పరారీలో ఉన్నాడు. సమాచారం మేరకు కమీషనర్ టాస్క్ ఫోర్స్, సెంట్రల్ జోన్ టీమ్, హైదరాబాద్ పై గోడౌన్‌పై దాడి చేసి, దయారామ్ చౌదరిని పట్టుకుని, గోడౌన్ నుండి పైన పేర్కొన్న డూప్లికేట్ మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో యజమాని నరేందర్ చౌదరి ఒకరు పరారీలో ఉన్నారు. నిందితులు కాపీ రైట్ చట్టాన్ని ఉల్లంఘించారు.
పట్టుబడిన నిందితులను సీజ్ చేసిన నకిలీ మెటీరియల్ %డ% ఖాళీ పెట్టెలు, ప్యాకింగ్ మెటీరియల్‌ను తదుపరి చర్య కోసం %హానూ%, అఫ్జల్‌గంజ్ %ఖూా%కి అప్పగించారు. వై.వి.ఎస్. సుధీంద్ర, %ణఎ%. కమీషనర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్, హైదరాబాద్, శ్రీ. ఎన్.రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ఐ శ్రీ. జి.నగేష్ మరియు సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్, హైదరాబాద్ సిబ్బంది.

## బాధితులకు సుజనా చౌదరి ఆర్థిక సాయం

విజయవాడ పశ్చిమ 51 వ డివిజన్ కొండ ప్రాంత బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కార్యాలయం

విజయవాడ పశ్చిమ, జులై 19.
గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గంలోని 51 డివిజన్లోని కొండ ప్రాంతంలో బాధిత కుటుంబానికి విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఎడతెరిపి లేకుండా



కురుస్తున్న వర్షములకుశుక్రవారం 51 డివిజన్ కొండ ప్రాంతంలోపర్యటించిన సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. కొండ ప్రాంతంలో నివసిస్తున్న కడవల నూకాలమ్మ, రాజు కుటుంబ సభ్యులకు సుజనా చౌదరి కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆర్థిక సాయం చేశారు. నూకాలమ్మ ఇల్లు వర్షాలకు పిచ్చింగ్ జారిపోయినది. సమస్య తెలుసుకొని వెంటనే వారిని పరామర్శించి కొండ ప్రాంతంలో పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కార్యాలయం పేర్కొంది. తమ సమస్య ఆలకించడంతోపాటు కొండ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తమకు ఆర్థిక సాయం చేసిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా భాజపా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ఈ గా సంపత్ కుమార్



అనంతపురం, జూలై 19 టౌన్ సూర్య వాస్తవం
అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ గా సంపత్ కుమార్ నియమితులయ్యారు. ఇదివరకు ఇక్కడ పనిచేస్తున్న సురేంద్ర సెలవు పై ఉండడంతో ఆయన స్థానంలో సంపత్ కుమార్ కు బాధ్యతలు అప్పగిస్తూ పై అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

## బీసీ జనగణన తరవాతే పంచాయతీ ఎన్నికలు

నాలుగు గోడల మధ్య నిర్ణయాలు తీసుకోం
బిఆర్ఎస్ చచ్చినపాముతో సమానం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్,జూలై19(సూర్యవాస్తవం):
బీసీ జనగణన అనంతరం తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాలుగు గోడల మధ్య తాము ఏ నిర్ణయాలు తీసుకోవడం లేదని, తమది ప్రజా ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం శాఖల మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజల మధ్యలో వారి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలిస్తుందని క్లారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం కేంద్రంతో భేషజాలకు పోవడంతో తెలంగాణ ప్రయోజనాలకు నష్టం వాటిల్లిందన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నట్లే, తెలంగాణకు సైతం న్యాయంగా రావాల్సిన నిధులను సక్రమంగా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము కోరుతున్నామని పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నామ మాత్రంగా కూడా మిగిలే ప్రసక్తేలేదని, గులాబీ పార్టీ పేకమేడలా కూలిపోతుందని.. వారే కూల్చుకుం టున్నారని మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు అధికారం ఇచ్చే పరిపాలన మీద ఫోకస్ చేయాలని కానీ, ప్రతిపక్ష నేతలు, లాయర్లు, జడ్జీలు, సినీ సెలబ్రిటీలు, రియల్ ఎస్టేట్ సంబంధించిన వారి వ్యక్తిగత విషయాలు తెలుసుకునేందుకు ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలపై ఫోకస్ చేశారంటూ మండిపడ్డారు. వేలకోట్లతో నిర్మించినా కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, త్వరలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ అన్ని కుట్రల్ని ప్రజలకు అర్థమయ్యేలా చేస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము అని, ఇంకా చంపాలని తాము అనుకోవడం లేదన్నారు.
బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాలను దిగమింగు కోలేక చెప్పాల్సి వస్తుందన్నారు. ధరణి పేరుతో రైతులు, పేదల భూములు ఇష్టారాజ్యంగా దోచుకున్నారు. ధరణి చట్టాన్ని సవరించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. బీఆర్ఎస్ మంచి చేస్తే మంచి అని చెబుతాం, కానీ వారి చెడును కూడా ప్రజలకు చూపించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. వేల కోట్ల ప్రజల సొమ్ముని కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నాలుగు గోడల మధ్య కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని, తమది ప్రజా ప్రభుత్వం కనుక, వారి అభిప్రాయాలకు అనుగుణంగా పాలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీ జనగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అని బయటకి గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు అప్పులు ఎందుకు చేసిందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం అడిగితే నామోషీ అని మిషన్ భగీరథ లాంటి వాటికి గత ప్రభుత్వం నిధులు అడగలేదని చెప్పారు. తామెంతో చేశామని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లు గొప్పలు చెప్పిన మిషన్ భగీరథ పథకం నీళ్లు రాష్ట్రంలో ఇంకా 30 శాతం మందికి చేరలేదని పేర్కొన్నారు.

## ఇరు తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

నిధుల కేటాయింపులో
ముందుకురాని ప్రభుత్వాలు
పెద్దవాగు కట్ట తెగడంతో
భారీగా నష్టం

ఖమ్మం,జూలై19(సూర్యవాస్తవం): ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్రమత్తం చేస్తూన్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగి పోవడంతో నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జలదిగ్బంధానికి కారణమైంది. పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది.
వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండిపడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977–78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయకపోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో మరమ్మతు చేశారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- : జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8500292992, 08554-220009**
**: ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**
**: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**

అనంతపురం, జులై 19 : టౌన్ సూర్య వాస్తవం

జిల్లాలో రానున్న రోజులలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేసిందని, కావున



ప్రజలందరూ నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8500292992, 08554-220009 ను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లివర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు ఆవకాశం ఉ ంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్ దగ్గర ఉ ండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్/ఎలెక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## జిల్లా నూతన ఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :

అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ ని



శుక్రవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే కందికుంట ప్రజా దర్బార్

కదిరి, సూర్య వాస్తవం

ప్రజా సమస్యల పరిష్కారానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి వినతి పత్రాలు తీసుకున్నారు. శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఎమ్మెల్యే కందికుంట ప్రజల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ,వినతి పత్రాలను



తీసుకున్నారు. అక్కడే సంబంధిత శాఖలకు ఆ వినతి పత్రాలను పంపేలా ఆదేశాలు జారీ చేయడంతో పాటు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే రోడ్లు భవనాల అతిథి గృహంలో ఉన్నారన్న విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో తెలియజేశారు. ఎమ్మెల్యే కూడా ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కదిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ఒక ఉన్నత ఆశయంతో ముందుకు వెళుతున్న తనకు అందరి సహకారం ఎంతో అవసరం అని, అభివృద్ధిలో కదిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శవంత మైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట అన్నారు.

## భౌతిక కాయానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి పల్లె

నల్లచెరువు జులై 19 సూర్య వాస్తవం

మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కొలేపల్లి రామస్వామి గురువారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న టిడిపి నేత మాజీ మంత్రి పల్లె



రఘునాథ్ రెడ్డి కుమ్మరవాండ్లపల్లి గ్రామానికి చేరుకుని రామస్వామి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించారు. రామస్వామి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు రమణారెడ్డి, దేవేంద్ర, సతీష్, కరుణాకర్,నాగిరెడ్డి,గింగిశెట్టి ఓరవాయి ఎల్లప్ప,రాజు కుమార్ సర్పంచ్ శంకర,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏమైంది ఈ రాష్ట్రానికి...?

- పసికందులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న కామాంధులు
-మహిళలకే కాదు.. బాలికలకు కూడా రక్షణ కరువు
- ఇంతవరకు దొరకని బాలిక వాసంతి డెడ్ బాడీ
-చిన్నారి డెడ్‌బాడీ ఆచూకీ పోలీసులకు సవాల్ - ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం):

ఏపీలో వరుసగా జరుగుతున్న అత్యంత దారుణ ఘటనలు సగటు వ్యక్తులను నివ్వెర పోయేలా చేస్తున్నాయి. రాష్ట్రంలో పసికందులపైనే కావడం గమనార్హం. వీటిలో ఒక ఘటన ఐదు రోజుల చిన్నారిపై జరగ్గా.. మరో రెండు ఘటనలు కూడా 8 ఏళ్ల ముక్కుపచ్చలారని చిన్నారులపై చోటు చేసుకున్నాయి. ఆయా ఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఉలిక్కిపడేలా చేయడం తోపాటు.. మహిళలకే కాదు.. బాలికలకు కూడా రక్షణ కొరవడిందనే చర్చకు దారితీశాయి. నంద్యాల జిల్లా పగిద్యాల మండలం మచ్చుమర్రి పరిధిలో ఎనిమిదేళ్ల బాలికపై జరిగిన అఘాయిత్యం రాష్ట్రం నివ్వెర పోయేలా చేసింది. బాలికను ఆడుకుందామని పిలిచిన ముగ్గురు బాలురు.. అత్యంత దారుణానికి ఒడిగట్టారు. అంతేకాదు.. ఆమెపై అత్యాచారం చేసి.. అనంతరం.. హత్య చేశారు.

బాలిక మృత దేహాన్ని ఓ బాలుడి తండ్రి.. కృష్ణానదిలో పడేయడం మరింత కలకలం రేపింది.ఇప్పుడు చిన్నారి డెడ్‌బాడీ ఆచూకీ పోలీసులకు సవాల్‌గా మారింది. మొదటగా పోలీసులు మత్స్యకారులు, గత ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. ఎంత జల్లెడ పట్టినా ఫలితం లేకపోవడంతో నిందితులను మరోసారి రహస్య ప్రదేశంలో విచారించారు. రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలోని శ్మశానంలో పడేశామని చెప్పగా.. మచ్చుమర్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని శ్మశాన వాటికల్లోనూ గాలింపు చేపట్టారు. తాజాగా, బాలిక మృతదేహాన్ని కృష్ణా నదిలో పడేశామని చెప్పగా.. ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో గాలిస్తున్నారు అయిన లాభం లేకుండా పోయింది.......మరోవైపు, ఇప్పటివరకూ బాలిక మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ బిడ్డ మృతదేహాన్నైనా తమకు అప్పగించాలని కన్నీటితో వేడుకుంటున్నారు. మరోపక్క ప్రభుత్వం కూడా సీరియస్ అయ్యి విధుల్లో నిర్లక్ష్యంగా ఉ




న్నారంటూ ఇద్దరు పోలీస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది.

ప్రజా సంఘాల ర్యాలీలు

మచ్చుమర్రి గ్రామంలో 8 సంవత్సరాల బాలిక వాసంతిని గ్యాంగ్ రేప్ చేసే హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం నాడు నంద్యాలలోని పద్మావతి నగర్ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట నంద్యాల ప్రజా వాల్మీకి సంఘాలు, విద్యార్థి సంఘాలు, వామపక్షాలు మానవహారం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ పి ఎస్ అధ్యక్షులు పులికొండ, డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొని మాట్లాడారు

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి..

ఏపీ రైతు వ్యవసాయ కార్మిక సంఘాలుడిమాండ్..

గుత్తి గ్రామీణం జులై 19 ( సూర్య వాస్తవం)

మండల పరిధిలో కొత్తపేట గ్రామసచివాలయం లో శుక్రవారం రైతు



సమస్యలను పరిష్కరించాలని సచివాలయ ఉద్యోగి కు వినతి పత్రం అందజేసిన రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కోరారు. అనంతరం రైతు కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20 వేలు ఇవ్వాలని 2023 ఖరీఫ్ రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు నిర్మల మద్దిలేటి వెంకటలక్ష్మి మాట్లాడుతూ 2023 ఖరీఫ్ రబీ లో తీవ్రమైన కరువు పరిస్థితి లు ఏర్పడ్డాయి సకాలంలో వర్షాలు రాక సాగుచేసిన వేరుసెనగ పప్పు సెనగ,కంది,మిరప,పత్తి ఆముదము, జొన్న కొర్ర,మొక్కజొన్న సజ్జ, పోద్దు తిరుగుడు,మినుములు పెసలు, అలసందలు సోయాబీన్ ఉలవలు తెల్ల కుసాలు ఇతర పంటలకు పూర్తిగా నష్టం వాటిల్లింది. అదేవిధంగా ఆయా కట్టు కింద సాగు చేసిన మిరప పంటకు చివర్లో నీరు అందక తీవ్రంగా నష్టపోవడం జరిగింది దీనితో పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడం వల్ల చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు కవులు రైతులు ఉన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2023 ఖరీఫ్ 28 మండలాలను రబీ 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం వెంటనే రైతులకు ఖాతాల్లోకి జమ చేసి 2023 ఖరీదు రబీలో పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పంట బీమా ప్రకటించాలి కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి రుణపంట నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించి 600 రూపాయలు రోజుకి పూలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ మోటర్లు ఉన్నాయి గత ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తే రాజకీయ అనుబంధాలతో నిమిత్తం లేకుండా రైతులు అందరం ఏకమై మీటర్లు పెట్టకుండా అడ్డుకున్నాం విద్యుత్ మోటార్ల పెట్టేందుకు ఇచ్చిన ప్రభుత్వ జీవో నెంబర్ 22ను రద్దు చేయాల్సిందిగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రామలక్ష్మి శ్యామల అలివేలమ్మ శివ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం..

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం, భావితరాల కోసం ప్రగతికి బాట..
జనసేన పార్టీ నాయకులు వాసగిరి మణికంఠ..

గుత్తి జులై 19(సూర్య వాస్తవం )

పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహం లో శుక్రవారం గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ అధ్యక్షతన అట్టహాసంగా సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆయన ఆశయ సాధనలో భాగంగా పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండాలని ఉద్దేశంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్యకర్తలను కన్నబిడ్డల్లాగా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు ప్రమాదాలు సంభవించినప్పుడు అండగా ఉండేందుకు ప్రమాద బీమా 5 లక్షలు, ఆరోగ్య భీమా యాభై వేలు అందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యంగా గత వైసిపి పాలనలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలో పెడుతూ, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిత్యం శ్రమిస్తున్న జనసేన పార్టీలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు...

ఈ అవకాశాన్ని జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, మెగా అభిమానులు తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.అనంతరం గుత్తి పట్టణం పురవీధుల్లో జనసేన శ్రేణులు తిరుగుతూ వ్యాపారుల , జనసేన పార్టీ సానుభూతిపరులు వద్ద పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిన్న వెంకటేశులు టౌన్ అధ్యక్షులు పాటిల్ సురేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య



టామ్ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు టౌన్ జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ అభిమాని నాగప్ప మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, ఖాదర్ మండల జనరల్ సెక్రెటరీ మిద్దె ఓబులేష్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సుబ్బయ్య, నాగరాజు లారెన్స్, కృష్ణ, ప్రకాష్, కృష్ణమూర్తి, హరికృష్ణ, ఖాజావలి షేక్షావలి, వేబిచెర్ల హసేన్, మురళి నాయక్, చెర్లోపల్లి హరికృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగింపు

పామిడి రూరల్ (సూర్య.వాస్తవం )

మండల పరిధిలో కాలాపురం గ్రామంలో స్మశాన వాటిక. వెళ్లే దారిలో. కంపచెట్లు రోడ్డుకు అడ్డంగా ఉన్నందున ఎవరైనా మరణించినప్పుడు.స్మాసానికి వెళ్లే దారి లేక. ఇబ్బందులు ఉన్నందున. పామిడి మండల ఇన్చార్జి



ఈశ్వర్ ఆదేశాల మేరకు. శుక్రవారం. కళాపురం గ్రామంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కంపచెట్లు తొలగించే కార్యక్రమం చేపట్టారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి దారి లేక ఇబ్బందులు ఉంటే ఇంచార్జ్ ఆదేశాల మేరకు కంపచెట్లు తొలగించామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో. సుధాకర్ మురళి. నారాయణస్వామి.వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కె.వి మురళి కృష్ణను. కలిసిన రాష్ట్ర కార్యదర్శి యాదవ్

గుంతకల్లు సూర్య వాస్తవం

అనంతపురం ఎస్పీగా నూతనంగా.బాధ్యతలు తీసుకున్నటువంటి మురళీకృష్ణను శుక్రవారం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ




గతంలో కూడా జన విజ్ఞాన వేదిక సంస్థ నుండి ఎంతోమందికి సేవల చేస్తున్నారని గతంలోనూ తెలుసుకున్నాను రాబోయే రోజుల్లో కూడా మీరు ప్రజలకు ఉపయోగపడే సేవలు చేసేటప్పుడు తన వంతు సహాయం ఎప్పుడు కావాలన్నా ఉపయోగించుకోవచ్చు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.జన విజ్ఞాన వేదిక పామిడి మండల అధ్యక్షుడు బంగారు శీన తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం... ప్రతి ఒక్కరి బాధ్యత

- పాత్రికేయుడు పులి తాయప్ప

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :



అనంతపురంకు చెందిన పాత్రికేయుడు పులి తయప్ప రక్తదానం చేసి ఓ మహిళ కు ప్రాణదాత అయ్యాడు. అనంతపురం ఇంద్రానగర్ కు చెందిన మహిళకు కడుపునొప్పి కారణ%శీ% చేత ఆపరేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో బి పాజిటివ్ రక్తం అవసరం కాగా ఆ మహిళ కుమారుడు తన వద్దకు వెళ్లి అడగగానే తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ లో పాత్రికేయుడు పులి తయప్పా రక్తదానం చేశాడు. ఈ సందర్భంగా తయాప్ప మాట్లాడుతూ ....ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలనీ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికోసం రక్తదానం చేస్తే ఆపదలో వారిని కాపాడుకోవచ్చున్నారు.

## కేతిరెడ్డి నుంచి మాకు ప్రాణాని ఉంది.....

-గతంలో కేతిరెడ్డి ఫ్యాక్షన్ చేస్తా అన్నాడు
- కేతిరెడ్డి నీ ఆంధ్రప్రదేశ్ నుంచే బహిష్కరించాలి
- జేసీ ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు

అనంతపురం (సూర్య వాస్తవం):

మాకు ప్రాణాని ఉంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు జేసీ ప్రభాకర్‌రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఫ్యాక్షన్ చేస్తా అని గతంలో మాట్లాడాడు..మాకు ప్రాణాని ఉంది.. కేతిరెడ్డిని తాడిపత్రి, అనంతపురం, మొత్తంగా ఆంధ్రప్రదేశ్ నుంచే బహిష్కరించాలని కోరారు.. కేతిరెడ్డి జీవితం గన్‌మెన్‌ల తోనే సాగిందన్న ఆయన.. పోలింగ్ రోజు కేతిరెడ్డి పెద్దారెడ్డి తమ కార్యకర్త సూర్యముని ఇంటిపై దాడి చేశారని తెలిపారు.. ఇక, గతంలో ఐఏఎస్, ఐపీఎస్ లు ఏపీని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఆ అధికారులు ఇప్పుడు లా గురించి మాట్లాడతారా? అని ఎద్దేవా చేశారు.. కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు ఆయన ఇద్దరు కుమారులను కూడా బహిష్కరించాలని డిమాండ్ చేశారు.



# వందరోజుల ఉపాధి కూలీలు కల్పించాలి

హిందూపురం రూరల్ జిల్లా 19 సూర్య వాస్తవం

లేపాక్షి/ గోరంట్ల/ టేక్ లోడు, జూలై 19:అర్హత గల ప్రతి కుటుంబానికి నైపుణ్యం లేని పనిని కనీస వేతనంలో వంద రోజుల ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(%వీ+చీ=జు+ూ%) జరిగే పనులను జిల్లా కలెక్టర్ గోరంట్ల మండలం, చిలమత్తూరు మండలం, లేపాక్షి మండలాలలో జరిగే ఉపాధి పనులను పరిశీలించారు ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో %ణఔహీూ ాణ% విజయేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లమండలం శింగిరెడ్డి పల్లి ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ %వీ+చీ=జు+ూ% పేదరికం యొక్క భౌగోళికతను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. సుస్థిర ఆస్తుల ఏర్పాటు,కి గ్రామీణ ప్రాంతాల్లో మన్నికైన ఆస్తులను సృష్టించడానికి ఈ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నదని తెలిపారు. దినసర కూలీలు పనులకు పట్టణాలకు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతాలలోని జరిగే ఉపాధి పనులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని కూలీలకు సూచించారు. అనంతరం చిలమత్తూరు మండలంలోని, నల్ల బొమ్మలపల్లి పంచాయతీలోని టేక్ లోడ్ సమీపంలో



వడకలపల్లి నుండి మూడు కిలోమీటర్ల వరకు మారెమ్మ గుడి వరకు రోడ్డుకిరువైపులా ఉపాధి కూలీలు గుంతల త్రవ్వి కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించడం జరుగుతూ ఉందని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరలా మూడు నెలల తర్వాత క్షేత్రస్థాయిలో నా పర్యటన ఇక్కడ ఉంటుందని ఆహ్లాద కరమైన వాతావరణంలో చెట్లు ఉండాలని సిబ్బందికి సూచించారు.

వారం రోజులు లోపు మీ వ్యక్తిగత ఖాతాల్లోకి నగదు జమ జిల్లా కలెక్టర్

లేపాక్షి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల వెనుక వైపున ఉన్న రాంప్రసాద్ మూడు ఎకరాలలో మామిడి పంట పెంపకం ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి కూలీలతో ముచ్చటించారు మహా త్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నాం రెండు నెలల కూలి డబ్బుల కోసం తపాలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం లోపు మీకు రావలసిన వేతన బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలో మీ వ్యక్తిగత ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ డి శివానంద నాయక్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో జ్యోతి, ఈసీ మధుసూదన్ టెక్నికల్ అసిస్టెంట్స్, గంగేటి పల్లి సర్పంచ్ బైపరెడ్డి తదితరులు పాల్గొన్నారు

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

KHADAPA DISTRICT
ఉమ్మడి కడప జిల్లా

శనివారం, 20 జూలై 2024
విజయవాడ



## రైల్వే కోడూరు అభివృద్ధికి శ్రీకారం చుట్టునున్న ముక్కా రూపానందరెడ్డి, త్వరలో నిరవేరబోతున్న రైల్వే కోడూరు స్వప్నం

రైల్వే కోడూరు (సూర్య వాస్తవం)
రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి రైల్వే కోడూరు అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ గురువారం విజయవాడ లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం రైల్వే కోడూరు అభివృద్ధికి ముక్కా రూపానందరెడ్డి బాటగా అడుగుల వేస్తూ నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన



తెలిపారు.ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్న రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్,గాలేరి నగరి కాలువ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఆర్ అండ్ బి రోడ్లు, కోడూరు టు వెంకటగిరి రోడ్డు, ముఖ్యంగా రోడ్ల అభివృద్ధి తదితర వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన అన్నారు.నియోజక వర్గానికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.ముఖ్యంగా డ్రైనేజీ చాలా ఘోరంగా ఉందని, వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని తొందరగా ఒక కొలిక్కి తీసుకొని రావడానికి, ప్రయత్నించాలని మాకు అనేక పిర్యాదులు వచ్చినట్లు ఆయనతో అన్నారు. ముక్కా రూపా నంద రెడ్డి అడిగిన రైల్వే కోడూరు సంబంధించిన పలు విషయాలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు, నియోజకవర్గానికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో రెవిన్యూ అధికారులతో సర్వే

**వంకస్థలాన్ని ఆక్రమించి పెట్రోల్ బంకు నిర్మాణం నిర్మాణంపై కౌన్సిల్ తీర్మానంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానిక కౌన్సిలర్ ఏపీ సుమలత.**

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు మున్సిపాలిటీ లోని కడప రోడ్డు ఆర్టీసీ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వంకస్థలాన్ని ఆక్రమించి నిర్మాణం రెవెన్యూ వారు కొలతలు



వేసి వాగు పరంబోకు స్థలానికి హద్దులు ఏర్పరచాలని కౌన్సిల్ తీర్మానంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్థానిక కౌన్సిలర్ ఏపీ సుమలత.
ఎమ్మెల్యే ఆదేశాలతో రెవిన్యూ అధికారులు సర్వేయర్ నేడు ఆక్రమిత స్థలం గుర్తింపు చేపట్టారు. ఆర్టీసీ పెట్రోల్ బంకు యాజమాన్యం 697/1లో దాదాపుగా రెండు సెంట్ల స్థలాన్ని ఆక్రమించినట్లు అధికారులు తేల్చారు.అయితే ఇప్పటికే గతంలో ఒకసారి కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేసి కూడా అధికారులు ఏమి తేల్చలేదు.ఇప్పుడు మళ్లీ కొలతలు వేసి ఆక్రమిత స్థలాన్ని గుర్తించారు.ఇప్పటికైనా స్థలాన్ని స్వాధీనం చేసుకుంటారా అన్న అనుమానం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలి

### తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన రాజంపేట భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్

అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం
అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని అగ్రహారం సమీపంలోని ప్రతిరోజు రాత్రి సమయాలలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని. అనేక పర్యాయాలు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అధికారులకు తెలియజేసిన ఎటువంటి చలనం లేకపోవడం శోచనీయమని భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ తెలిపారు. భాజపా



మండల పార్టీ తరపున తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని, ఇదే కొనసాగితే అన్నది నీ అనుకుని ఉన్న పొలాలకు కోత ఏర్పడి రైతులు తీవ్రంగా నష్టపోతారని, భూగర్భ జలాలు కూడా అడుగంటి పోయే ప్రమాదం కూడా ఉందని, వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మండల అధికారులు ఇసుకాసురుల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పై అధికారులను కలిసి మండల అధికారుల నిర్లక్ష్యపు ధోరణిని వివరించాల్సి ఉంటుందనివారు హెచ్చరించారు.కార్యక్రమంలో ఆయన వెంటస్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, సీనియర్ నాయకులు గోపాల్ రాజు, సత్యం నాయుడు, సుబ్బరామరాజు, తెదేపా నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం స్థల పరిశీలన..!

### - జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్

దువ్వూరు, సూర్య వాస్తవం : మండల కేంద్రమైన దువ్వూరులోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో పెట్రోల్ బంకు నిర్మాణం కోసం స్థలవంనం జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ,ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు



తాసిల్దార్ కార్యాలయంలో ఆవరణ నందు పెట్రోల్ బంకు నిర్మించుటకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని స్థలములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి, మండల సర్వేర్ పద్మావతి, సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

# స్కూళ్లు కాలేజీలు వదిలిన తర్వాత ఆకతాయి యువకుల అల్లర్లు అంతా ఇంతా కాదు

### మైదుకూరు పట్టణంలో బాలికలకు పొంచి ఉన్న ప్రమాదం.

### స్కూలు, కాలేజీల బయట కడప రోడ్డులో ప్రధాన రోడ్డుపై ఈలలు, కేకలతో అల్లరి చేస్తున్న ఆకతాయిలు

మైదుకూరు సూర్య వాస్తవం
మైదుకూరు పట్టణంలో బాలికలకు పొంచి ఉన్న ప్రమాదం. మైదుకూరు



పట్టణంలో ఆకతాయి , యువకుల వల్ల ప్రమాదం పొంచి ఉంది పట్టణంలో సాయంత్రం స్కూల్స్, కాలేజీలు వదిలే సమయానికి సాయంత్రం నాలుగు గంటల నుండి ఐదున్నర ఆరు గంటల వరకు మోటార్ సైకిల్స్ లో ఒక్కొక్క మోటార్ సైకిల్ లో ఇద్దరూ, ముగ్గురు యువకులు ఎక్కి స్కూల్స్ , కాలేజీల బయట కడప రోడ్డులో ప్రధాన రోడ్డుపై ఈలలు, కేకలతో అల్లరి చేస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో బాలికలు, మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఒకసారి ఆలోచిస్తే మైదుకూరులో ఈ యువకులు చేస్తున్న అల్లరి పై చర్యలు చేపట్టకపోతే ఏ సమయంలో ఏం జరుగుతుందోనని ప్రజలు, బాలికల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని కావున మైదుకూరు పట్టణంలోని స్కూల్స్, కాలేజీల యాజమాన్యం ఈ విషయంపై, పోలీస్ శాఖ



వారి దృష్టికి తీసుకెళ్లి పట్టణంలో సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ అల్లరి చేసే యువకులపై చర్యలు తీసుకునే విధంగా ఆలోచించాలని అటు ప్రజలు తల్లిదండ్రులు కోరారు.
అలాగే రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు కడప కర్నూల్ హైవే పైన ఉన్న టి బంకుల వద్ద నైట్ పూట మద్యం సేవించడం బైక్ రేసింగ్ చేయడం అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. అలాగే కడప రోడ్డులోని ఎస్సార్ పెట్రోల్ బంక్ పక్కనున్న టీ బంకులో మద్యం సేవించడం జరుగుతున్న పట్టించుకోవడం లేదు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### వ్యవసాయ ఓటర్లకు సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం న్యూస్
విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వ్యవసాయ మోటార్లకు సకాలంలో విద్యుత్



సరఫరా చేయాలని ఉమ్మడి కడప జిల్లా విద్యుత్ సూపరిడెంట్ ఇంజనీర్ రమణ పేర్కొన్నారు.శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని మద్దిరేవుల 33-11 సబ్ స్టేషన్ ను అలాగే ట్రాన్స్ఫార్మర్లు, లైన్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో సభా భవనంలో లక్కిరెడ్డిపల్లి డివిజన్ పరిధిలోని వీరబల్లి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి విద్యుత్ క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సక్రమంగా ఉండాలని లైన్లు ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. విద్యుత్ వల్ల ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు.రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకుంటే వెంటనే స్పందించి రైతు సమస్యలు పరిష్కరించాలన్నారు.రైతుల ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్లు అమర్చి పంట ఎండిపోకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ



అధికారులదే అన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా కాకుండా లైన్మెన్లు విద్యుత్ లైన్లను పరిశీలించాలన్నారు.లూజు లైన్లు లేకుండా జాగ్రత్తలు తీసుకొని, కట్టెల పైన విద్యుత్ లైన్లను అమర్చి చాలామంది మోటర్లు ఆడిస్తుంటారని అలాంటి ప్రదేశాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని కట్టెలపై అక్రమ విద్యుత్తు తీగలు ఉండకుండా చూడాలన్నారు.రోడ్లపై ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు కంచ లేక ప్రహరీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఏడి రామచంద్ర రెడ్డి, ఏఈ హరినాథ, మూడు మండలాల విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్. రాష్ట్రపార్టీ అధ్యక్షులు శ్రీనివాస రావును కలిసిన బోనముల

అన్నమయ్య సూర్య వాస్తవం
విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి నాయకత్వంలో నారా లోకేష్ ని మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి



# ఎంపీ మిథున్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

### వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి,

రైల్వే కోడూరు సూర్య వాస్తవం.
రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పై పుంగనూరులో టిడిపి నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రైల్వే కోడూరు వైసిపి సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దిరెడ్డి గౌరవమైన నాయకుడని పేదల పెన్నిధిఅని



ఆయన ఎటువంటి కక్ష సాధింపు తెలియని నేత అని అటువంటి నాయకుడు పై పుంగనూరులో దాడులు చేయడం ,కారు అద్దాల పగలకొట్టడం పిరికిపందల చర్య అని ఆయన అన్నారు. అభివృద్ధిలో పోటీ పడాలి కానీ ఎటువంటి క్రూరమైన దాడులు చేయడం సబబు కాదని ఆయన హెచ్చరించారు. అధికారంలో ఉన్నామని విచ్చలవిడిగా దాడులు చేస్తే ప్రతిదాడులు ఎదురయ్యే అవకాశం ఉందని ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో దాడులను అరికట్టాలని ఆయన పేర్కొన్నారు

# నంద్యాల ఎంపీ శబరి రెడ్డి ని కలిసిన ఏపీ రెడ్డి సంఘం నాయకులు

### - ఎంపీ శబరి ని సన్మానించిన రెడ్డి సంఘం

దువ్వూరు, సూర్య వాస్తవం :
ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర కమిటీ, మరియు వైయస్సార్ జిల్లా కమిటీ,అనంతపురం కమిటీల ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి రెడ్డి ఘనంగా సన్మానించారు శుక్రవారం నంద్యాల జిల్లా మండల



కేంద్రమైన మచ్చుమరి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి, కోశాధికారి సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని గోపాల్ రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్మోహన్ రెడ్డి ,అనంతపురం జిల్లా అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సానపురెడ్డి సుహాసిని రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు శబరి రెడ్డి సంఘము సభ్యులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ కు ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు మీ వంతు కృషి చేయాలని ఎంపీ ని రెడ్డి సంఘం సభ్యులు కోరారు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె రెడ్డి సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు



అనంతరం నందికొట్కూర్ మాజీ శాసనసభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించి ఆయనతో రాస్తా సమస్యలపై చర్చించడం జరిగిందని రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బాబుల్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు జిడ్డు రమణారెడ్డి, నాయకులు భయపురెడ్డి, రాష్ట్ర యువజన వివాహ అధ్యక్షులు భరత్ రెడ్డి రాష్ట్ర యువజన విభాగం కార్య నిర్వాహక అధ్యక్షులు విశ్వనాధ్ రెడ్డి, ఉపాధ్యక్షులు దామోదర్ రెడ్డి, సంఘం సభ్యులు అమ్మిరెడ్డి వెంకట నాగిరెడ్డి, పోలక సుబ్బారెడ్డి, నారుపల్లె లక్ష్మీనారాయణరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ బి రోడ్డుకు హద్దులు చూపించండి..!

### - తాసిల్దార్ కు అధికారుల వినతి

దువ్వూరు, సూర్య వాస్తవం : మండల కేంద్రమైన దువ్వూరులోని ఆర్అండ్ బి రోడ్డుకు హద్దులు చూపించాలని మండల తహసిల్దార్ ఉమారాణికి ఆర్ అండ్



బి ఏ ఈ రజియా వినతి పత్రం అందజేశారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణిని కలిసి ఎఇ వినతిపత్రం అందజేశారు. పుల్లారెడ్డిపేట గ్రామంలో నుంచి ఆంజనేయస్వామి గుడి వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా హద్దులు చూపాలని ఏ ఈ రజియా కోరారు.

## రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం యూత్ వింగ్ అధ్యక్షులుగా పరుశురాం



గాలివీడు సూర్య న్యూస్: శుక్రవారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి వాల్మీకి గారు రాష్ట్ర వాల్మీకి సేవ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు గా బండి వెంకట సాయి పరుశురాంను నియమిస్తూ రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు %=ూూ% విధి విధానాలకు లోబడి వాల్మీకి బోయల %ూు% పునరుద్ధరణ అంశం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు, తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన పెద్దలకు నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తికి, ఉపాధ్యక్షులు కుర్లపల్లి మోహన కి,జాయింట్ సెక్రెటరీ పెనుకొండ ఆనంద్,కి అధికార ప్రతినిధి మేకల శివప్రసాద్కి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## తుడా ఛైర్మన్ గా జనసేన పార్టీ నాయకురాలు చైతన్య ?

తిరుపతి, సూర్యవాస్తవం
తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుడా ఛైర్మన్ గా జనసేనా పార్టీ నాయకురాలు శ్రీమతి చైతన్య పేరు దాదాపు ఖరారైంది. జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ఇన్ఛార్జ్గా, పార్టీ బలోపేతంతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపునకు విశేషంగా కృషి చేసినందుకు గానూ జనసేనా పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశీర్వాదంతో శ్రీమతి చైతన్య పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం.



కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తుడా ఛైర్మన్ పదవి కోసం పలువురు టీడీపీ నాయకులు పోటీలో ఉన్నారు. కానీ చిత్తూరు జిల్లాలోని సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని స్వయానా శ్రీ ఆదికేశవులు నాయుడు గారి మనుమరాలైన శ్రీమతి చైతన్య వైపు జనసేన పార్టీతో పాటు కూటమి అగ్రనాయకులు మొగ్గుచూపుతున్నారు. శ్రీమతి చైతన్య గారి అభ్యర్థిత్వాన్ని జనసేనా, టీడీపీ, బీజేపీ పూర్తిగా బలపరుస్తున్న కారణంగా రెండు, మూడు రోజుల్లో శ్రీమతి చైతన్య పేరును తుడా ఛైర్మన్గా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు శాసనసభకు, చిత్తూరు పార్లమెంట్ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశాలున్నా%ౌ% అధినాయకత్వం ఎంపికల్ని కాదనకుండా ఆయా చోట్ల నిలిపిన కూటమి అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి నాయకులు శ్రీమతి చైతన్య అభ్యర్థిత్వానికి మద్దతు పలుకుతున్నారు. పైగా ఈమె అదికేశవుల నాయుడు గారి కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకురాలు కావడంతో%ౌ% ఈ పదవిని చైతన్యకు ఇవ్వడం ద్వారా వారి కుటుంబానికి సరైన గౌరవం కల్పించినట్లవుతుందని, ఆ ప్రాంతంలోని సామాజిక సమీకరణాల్ని సైతం తృప్తి పరిచినట్లవుతుందని అన్నారు ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తనకి పుట్టినరోజు శభాకాంక్షలు తెలియచేశారు.

## ఇన్స్టంట్ పరీక్షలకు అవకాశం కల్పించాలి

కడప బ్యూరో సూర్యవాస్తవం
డిగ్రీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యోగి వేమన యూనివర్సిటీ అధికారులు అందరికీ అన్ని పరీక్షలకు ఇన్స్టంట్ అవకాశం కల్పించాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం ఓబులేసు యాదవ్ కోరారు. యోగి వేమన నూతన వీసీగా ఎంపికైనా కృష్ణారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి అనంతరం వీసీ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ 2021- 2024 సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు యోగి వేమన యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. 4వ సెమిస్టర్ వరకు ఒక్క పరీక్షకు మాత్రమే అవకాశం ఇవ్వడం కారణంగా వందలాది మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని గుర్తు చేశారు. అన్ని పరీక్షలు రాసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం ఉన్న ఎగ్జామ్ సమయాన్ని పొడిగించాలని కోరారు. స్పందించిన వీసీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక్క వారం లోపే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, యశ్వంత్ రెడ్డి, ఆదిత్య, సుశాంత్, విశాల్, గౌతమ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

CHITHUR DISTRICT
ఉమ్మడి చిత్తూరు జిల్లా

శనివారం, 20 జూలై 2024
విజయవాడ


## కాణిపాకం ఆలయంలో ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణ. ఆలయ ఈవో వెంకటేశు

ఐరాల సూర్య వాస్తవం న్యూస్ జూలై 19.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాక వినాయక స్వామి ఆలయంలో దేవస్థానమునకు అనుబంధ ఆలయమైన మరగదాంబిక సమేత శ్రీ మణికంఠేశ్వర స్వామి దేవస్థానం నందు గల మరగదాంబికా దేవి దుర్గాదేవి అమ్మవార్లకు ప్రధాన ఆలయము నందు ఆదివారం ఆషాడ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణ వివిధ కూరగాయలతో పండ్లతో అలంకరణ అత్యంత వైభవముగా అలంకరించి భక్తులకు ఉదయం 6 గంటల నుండి దర్శనము కల్పించబడుతుందని ఈవో తెలియజేశారు. కావున భక్తులు అందరూ విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదములను సేకరించవలసిందిగా కోరారు. భక్తుల నుండి వివిధ రకములైన కూరగాయలను ఉచితంగా స్వీకరించబడునని ఈవో తెలియజేశారు. కూరగాయలు సమర్పించు భక్తులు శనివారం 20వ తేదీ ఉదయం శివాలయం అర్చకుల దగ్గర సమర్పించగలరని తెలియజేశారు. సదరు కార్యక్రమం నందు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కాణిపాక ఆలయ ఈవో వెంకటేశు తెలియజేశారు.



## అక్రమ వసూళ్ల ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్-

### దళారులుగా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు: తిరుపతి డిఎస్పి

సూర్యవాస్తవం, తిరుపతి ప్రతినిధి:-

తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తులను ఏమార్చి అక్రమంగా డబ్బులు గుంజుతున్న దళారీలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు తిరుపతిలోని 6 మంది ఆటో డ్రైవర్లను తీవ్రంగా హెచ్చరిస్తూ తిరుపతి డిఎస్పి రవి మనోహరాచారి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ ఆటో డ్రైవర్లు టీటీడీ యాప్ ను తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకుని రోజువారి అందు బాటులో ఉన్న శ్రీవారి దర్శన టోకెన్లను చూస్తారు. రైల్వే స్టేషన్ బస్ స్టేషన్ వద్ద భక్తులకు ఎలాగైనా దర్శనం టోకెన్లు ఇప్పిస్తామని నమ్మబలికి విష్ణు నివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాస మంగాపురం ప్రాంతాలలో సర్వ దర్శనం టోకెన్లు ఇచ్చు కౌంటర్ వద్ద సదరు భక్తులకు సర్వదర్శన టోకెన్లు ఇప్పించి అధిక మొత్తంలో అమాయక భక్తుల నుండి డబ్బులు గుంజడమే వీరి ప్రవృత్తి అని డిఎస్పి తెలిపారు. ఇటువంటి వారు తమ చర్యలు మానుకోవాలని లేదంటే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం న్యూస్

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోణంపేట వైద్యాధికారి సిద్దయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ వర్షాకాలంలో కలుషిత నీరును తాగడం వలన చాలామంది విరోచనాలు గురవుతున్నారని నీరును కాచి తాగాలని ఆయన విద్యార్థులకు




సూచించారు. అంతేకాకుండా భోజనం ముందు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమల వలన డెంగ్యూ ,మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుష్టు వ్యాధిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటిముందు చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని పాత టైర్లు, ఖాళీ కొబ్బరి చిప్పలు, మురికి నీరు లేకుండా శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి, సిబ్బంది ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వైసీపీ పార్లమెంటరీ సమావేశం

### పార్లమెంటు సమావేశాల్లో వైసీపీ ఎంపీలు లేవనెత్తాల్సిన అంశాలపై దిశా నిర్దేశం

కడప బ్యూరో సూర్యవాస్తవం

ఏపీలో వైసీపీ పార్లమెంటరీ సమావేశం ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం



జరగనుంది. ఈ భేటీకి పార్లమెంటు సభ్యులు, రాజ్యసభ సభ్యులు తాడేపల్లికి రావాలని వైసీపీ కేంద్ర కార్యాలయం శుక్రవారం సమాచారం పంపింది. పార్లమెంటు సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన విధి విధానాలు, రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా వంటి లేవనెత్తాల్సిన అంశాలను జగన్మోహన్ రెడ్డి ఎంపీ లకు దిశానిర్దేశం చేయనున్నారు.

## కన్వర్ యాత్రపై యోగి వివాదాస్పద ఆదేశాలు..

### భగ్గుమన్న సొంతపార్టీ నేతలు,ఎన్డీయే నేతలు..

ఏటా లక్షలాది మంది శివభక్తులు పాల్గొనే 'కన్వర్ యాత్ర' రూటులో తినుబండారాలకు ( సంబంధించి ఉత్తప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారంనాడు ఇచ్చిన ఆదేశాలు వివాదాస్పదంగా మారాయి. తినుబండారాల దుకాణాల వద్ద యజమానులు, సిబ్బంది పేర్లు తప్పనిసరిగా ఉండాలని సీఎం ఆదేశాలిచ్చారు. ఈ ఆదేశాలపై విపక్షాల నుంచే కాకుండా అధికార ఎన్డీయే భాగస్వాముల నుంచి కూడా విమర్శలు వెల్లువెత్తాయి. ఇలాంటి ఆదేశాల వల్ల మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

కుప్పం జూలై 19 సూర్య వాస్తవం

కుప్పం నియోజకవర్గ పరిధిలోని కంగుంది గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుప్పం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పీఎస్ మునిరత్నం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తుందన్నారు.

ఉన్నత చదువులు మన భవిష్యత్తును తీర్చిదిద్దుతాయని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎవరూ పొందనన్ని డిగ్రీలను పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసారంటే దానికి ఆయన చదివిన చదువే కారణమన్నారు. ఒక సామాన్య పేద కుటుంబంలో పుట్టి ప్రపంచ స్థాయి శాస్త్రవేత్తగా పేరుగాంచిన మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం ఒకప్పుడు దినపత్రికలను పంచుతూ కుటుంబాన్ని పోషించుకుంటూ చదువుకునేవారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన శాసనసభ్యులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారంటే దానికి కారణం ఆయన కష్టపడి



చదవడమే అన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు తమ గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలన్న ఆశయంతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సమస్యలు పరిష్కరిస్తారని విద్యార్థులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంగుంది పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# కుప్పంకు కొత్త కమిషనరొచ్చారు..

### కుప్పం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వి.శ్రీనివాసరావు

### కొత్త కమిషనర్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్సీ కంచర్ల

కుప్పం జూలై 19 సూర్య వాస్తవం

కుప్పం పట్టణ మున్సిపల్ కమిషనర్ గా వి. శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీ పై కుప్పం కమిషనర్ గా









వచ్చారు. కుప్పం కమిషనర్ గా పనిచేస్తున్న నాగేశ్వరావు ను నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ గా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో కుప్పం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. శ్రీనివాసులు తొలుత కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ లను కలిసి వారికి దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వి శ్రీనివాసరావును అభినందిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలు మేరకు కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. చిత్తూరు జిల్లాలో కుప్పం మున్సిపాలిటీని నభూతో న భవిష్యత్ అన్న రీతిలో తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. కమిషనర్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిలా 18 గంటలు పనిచేసి చిత్తూరు జిల్లా లో కుప్పం మున్సిపాలిటీని ఆదర్శనీయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ, కడ ప్రాజెక్టు డైరెక్టర్, ఇతర నేతలు అధికారుల సహకారంతో కుప్పం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలను ఆయనకు పరిచయం చేశారు. అనంతరం ఆయన కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ రెవెన్యూ ఆఫీసర్, మేనేజర్ ఇమ్రాన్, ఇంజనీర్లు ఏ పుష్పగిరి నాయక్, ఆంజనేయులు నాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎల్ తిరుమలరావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ అబ్దుల్ రహీం, మున్సిపల్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగాలని...

### రైతుల కళ్లలో ఆనందం కలిగించేలా దేవతల దీవెనలు ఇవ్వాలని మొక్కుకున్నా..

### నిడిమామిడి లో ఉట్ల పరుష కు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి జూలై 19 సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగాలని ఆ ముక్కోటి దేవతలను కోరుకున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. శుక్రవారం పుట్టపర్తి మండలం నిడి మామిడమ్మ ఉట్ల పరుష కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని నిడి మామిడి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపిస్తూ ఊరేగింపుగా గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయానికి వెళ్ళారు. అక్కడి నుంచి నిడిమామిడి అమ్మ గ్రామదేవత దేవాలంలో పూజారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంద్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలబడాలని ,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవతలను ప్రార్థించారు. ఆ దేవుని ఆశీస్సులతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి జరగాలని సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం కళ్లల్లో ఆనందం కలిగించేలా దేవతల దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు



ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జన సేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో చేపట్టిన పనుల్లో డొల్ల

### మంజూరైన నిధులకు, పనులకు కానరాని పొంతన

### ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్ హడావిడి

### ఇచ్ఛాపురం పర్యటనలో అధికారులతో మంత్రి రామ్మోహన్ సమీక్ష

శ్రీకాకుళం,జూలై19(సూర్యవాస్తవం): వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన చాలా పనుల్లో డొల్లతనం సమీక్షల్లో బయటపడుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇరిగేషన్, రూరల్ వాటర్ స్కీమ్, పంచాయతీరాజ్, పథకాల్లో గతంలో మంజూరైన నిధులు పనులకు పొంతన లేదని చెప్పారు. ఉద్దానం వాటర్ ప్రాజెక్ట్ పై మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హడావిడి చేశారని అన్నారు. 400 గ్రామాలకు మంచి నీరు అందితుందని.. ఇంకా 700 గ్రామాలకు తాగునీరు ఇవ్వాలని తెలిపారు. జిల్లా దశ దిశను మార్చే నదుల అనుసంధానంపై ప్రత్యేక కార్యాచరణలో ముందుకు వెళ్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇచ్ఛాపురంలో శుక్రవారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి తెలుగుదేశం కంచుకోట ఇచ్ఛాపురం నియోజకవర్గ పర్యటనకు వచ్చారు. సాదరంగా ఆహ్వానం పలికిన కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ స్వేచ్ఛ వతి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్న అనంతరం ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బెందాళం అశోక్‌తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ, మండలంలోని ప్రధాన సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం వచ్చే విధంగా మేము చర్యలు తీసుకుంటాం. అవసరమైతే ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడుని కూడా కలిసి సమస్యలను పరిష్కరిస్తాం అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ దాసరిరాజు , మున్సిపల్ చైర్మన్ ముఖ్య అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే మైక్రోసాఫ్ట్‌కు సంబంధించిన 365 యాప్స్ సేవల్లో శుక్రవారం సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో బ్యాంకులు, విమానయాన సంస్థలు, టెలికాం, మీడియా సహా అనేక రంగాలపై దాని ప్రభావం పడింది. ఆ క్రమంలో లండన్ స్టాక్ ఎక్స్‌చేంజ్‌లో సేవలు నిలిచిపోయాయి. ఈ సేవలు నిలిచిపోవడంతో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. మైక్రోసాఫ్ట్ సాంకేతిక సమస్య కారణంగా పౌరవిమాన యాన శాఖకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. కొద్దిసేపటి క్రితం విమానయాన శాఖ అధికారులతో మాట్లాడానని వివరించారు. విమానయాన రంగంపై ప్రభావం చూపకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు.

## అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శుక్రవారం అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శనివారం ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చు. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదారాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. వాయవ్య దిశగా పయనించి.. పూరీ సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉంది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదాదవరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వై.యస్.ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని నివాసంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జిల్లాల్లో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. చెరువులు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. గతంలో జరిగిన ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలతో గోదావరి కట్టలు బలహీనపడ్డాయని.. వాటిపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. విపత్తులు వచ్చినప్పుడే సమర్థత బయటపడుతుందని చెప్పారు. వాతావరణశాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించవచ్చని సూచించారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు. మరోవైపు మంత్రి అనిత శ్రీవారి దర్శనం కోసం శుక్రవారం తిరుమల వెళ్లారు. అలిపిరి కాలినడక మార్గంలో కొండపైకి బయల్దేరారు.

## వినుకొండ హత్యపై జగన్ అబద్ధాలు

### టిడిపికి ఆపాదించే చర్యలు సరికాదు

### సంక్షేమ శాఖ మంత్రి డోలా విమర్శలు

అమరావతి,జూలై19(సూర్యవాస్తవం): గుంటూరు జిల్లా వినుకొండలో జరిగిన హత్యను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి ఆపాదించడం సిగ్గుచేటని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేయడం ఆయనకే చెల్లుతుందని మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలకు జగన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. అయితే వినుకొండలో బుధవారం జరిగిన దారుణ హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ రోజు రాత్రి వైసీపీ నేత రషీద్‌ను జిలానీ అనే వ్యక్తి నడిరోడ్డుపై కత్తితో దాడి చేసి చంపేశాడు. దీనిపై ఇప్పటికే టీడీపీ, వైకాపా నేతల మధ్య వార్ నడుస్తోంది. దీనికి తోడు ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ స్పందించడం అగ్నికి ఆద్యం పోసినట్లయింది. ఆయన బెంగళూరు పర్యటనను సైతం మధ్యలో ఆపేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వినుకొండకు వచ్చారు. అయితే ఘటనపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన తప్పుపట్టడంపై మంత్రి డోలా ఆగ్రహం వ్యక్తం చేశారు. సందర్భంగా మంత్రి డోలా మాట్లాడుతూ..' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదు. సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డిని సైతం చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ పుస్తకం రాసి టీడీపీపై తప్పుడు ప్రచారాలు చేశారు. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే. వైసీపీ హయాంలో హతుడు రషీద్, నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా?. ఆనాడు జగన్ చేసిన పాపానికి ఇవాళ ఓ వ్యక్తి తన నిండు ప్రాణాన్ని మూల్యంగా చెల్లించాల్సి వచ్చింది. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి. లేదంటే ప్రజలే ఆయణ్ని శాశ్వతంగా రాజకీయాల నుంచి పంపించేస్తారు' అని అన్నారు.

## భారీ వర్షాలతో గోదావరిలో వరద ఉధృతి

### కోటిపల్లి రేవులో ప్రయాణాలు నిలిపివేత

కోనసీమ,జూలై19(సూర్యవాస్తవం): నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కోటిపల్లి రేవులో ప్రయాణాలు నిలిపివేశారు. గౌతమి గోదావరి నదిలోను వరద ప్రవాహం పెరగడంతో ముందు జాగ్రత్త చర్యగా మండల అధికారులు రేవు ప్రయాణాలను నిలిపివేశారు. దీనివల్ల కోటిపల్లి నుండి అమలాపురం వెళ్లే వారు యానం వారధి మీదుగా ప్రయాణాలు కొనసాగించాలని అధికారులు సూచించారు. అదేవిధంగా కోటిపల్లి రేవులో పంటి రాకపోకలు 19 శుక్రవారం నుండి వరద కారణంగా నిలిపివేసినట్లు వరదలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రయాణాలు తిరిగి పునరుద్ధరిస్తామని ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి కోటిపల్లి రేవులో ప్రయాణాలు విరమించుకోవాలని వారు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## చంద్రబాబు పేషీలోకి సీనియర్ అధికారి రాజమౌళి

అమరావతి,జూలై19(సూర్యవాస్తవం): ముఖ్యమంత్రి చంద్రబాబు పేషీలోకి మరో కీలక ఐఏఎస్ అధికారి చేరిపోయారు. సీఎం కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రాజమౌళిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఏపీ ప్రభుత్వానికి రిపోర్టు చేసిన ఐఏఎస్ రాజమౌళికి వెంటనే పోస్టింగ్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఇటీవల కేంద్ర సర్వీసుల నుంచి కేంద్ర ప్రభుత్వం ఆయణ్ని రిలీవ్ చేసింది. డిప్యుటేషన్‌కు అపాయింట్‌మెంట్స్ కమిటీ అనుమతి ఇచ్చిన వెంటనే రాజమౌళిని విధుల్లో చేరాలంటూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ రాజమౌళి 2014-19 మధ్య కూడా రాష్ట్రంలో పని చేశారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా ఉంటూ ఏపీ సీఎంవోలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు కూడా రాబోయే మూడేళ్లు ఆయన సీఎంవోలోనే విధులు నిర్వహించనున్నారు. ఆయన రాకతో సీఎంవో కీలక అధికారుల సంఖ్య నాలుగుకు చేరింది. ప్రస్తుతం సీఎం ముఖ్య కార్యదర్శిగా ముద్దాడ రవిచంద్ర, సీఎం కార్యదర్శిగా ప్రద్యుమ్న, అదనపు కార్యదర్శిగా కార్తికేయ మిశ్రా విధులు ఉన్నారు.

# నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు. ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలమాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్ట్రీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు. మరి నాని నిర్ణయం ఎలా ఉ ఒటుందో చూడాలి.



## ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు.

## రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్‌చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.







## నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేందప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళు.. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు

ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది. ఆమె పరిచయమైన కొద్ది గంటల్లోనే రాఘవ ప్రపోజ్ చేయడం.. ఆ వెంటనే పెళ్లి చేసుకోవడం చకచకా జరిగిపోతాయి. కాకపోతే తొలి రాత్రి రోజే ఆనంది చేతిలో చావు దెబ్బలు తింటాడు రాఘవ. దానికి ఆమె మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధ పడుతుండటమే కారణం. మరి దీనివల్ల రాఘవ ఎన్ని తిప్పలు పడ్డాడు. ఆనందిలో ఉన్న ఐదు పర్సనాలిటీస్ ఏంటి? అన్నది తెరపై చూసి తెలుసుకోవాలి. మల్టిపుల్ స్ప్లిట్ పర్సనాలిటీ డిజార్డర్ నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో ఆ పాయింట్‌ను సీరియస్‌గా చూపిస్తే.. దీంట్లో మాత్రం దాన్ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశారు. భార్యతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలని కలలు కనే కుర్రాడి జీవితంలోకి అపరిచితురాల్లాంటి అమ్మాయి భార్యగా వస్తే ఏమైందనేది క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం. ఆరంభంలో కథను తాను అనుకున్నట్లుగా పూర్తిగా వినోదభరితంగా చూపించడంలో పైచేయి సాధించినా.. ద్వితీయార్ధానికి వచ్చేసరికి కథను భావోద్వేగభరితంగా నడిపించాలో.. వినోదాత్మకంగా చూపించాలో అర్థం కాక దర్శకుడు తడబడినట్లు అనిపిస్తుంది. దీనికి తోడు కథానాయిక పాత్రలోని సంఘర్షణను ప్రభావవంతం గా తెరపైకి తీసుకురాలేకపోవడం.. ఆమెకున్న సమస్యను పోగొట్టడానికి హీరో చేసే ప్రయత్నాలు సిల్లీగా మరీ సినిమాటిక్‌గా ఉండటం చిత్ర ఫలితాన్ని దెబ్బతీశాయి. ఈ సినిమా రాఘవ కోణం నుంచి వినోదాత్మకంగా ప్రారంభమైనా చివరికి అది కొనసాగలేదు. రాఘవ పాత్రలో ప్రియదర్శి చక్కగా ఒదిగిపోయారు. తనదైన కామెడీ టైమింగ్‌తో ఆద్యంతం నవ్వించే ప్రయత్నం చేశారు. దీంట్లో నభా నటేష్ ఐదు భిన్నమైన కోణాలున్న పాత్రలో కనిపించింది. ఆ పాత్రల్లోని వేరియేషన్స్‌ను తనదైన నటనతో చక్కగా చూపించింది. ఆమెకు.. దర్శికి మధ్య వచ్చే ఫన్నీ సీన్స్ బాగానే వర్కవుటయ్యాయి. కానీ, తన పాత్రకు సంబంధించిన డబ్బింగ్ అంతగా కుదర్లేదనిపిస్తురది. అనన్య నాగళ్ల, మురళీధర్ గౌడ్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి. సుహాస్, బ్రహ్మానందం, నిహారిక కొణిదెల తదితరులు అతిథి పాత్రల్లో తళుక్కుమన్నారు.





## ఇంకెన్నాళ్లు..బాధను దిగమింగి నవ్వుతూ పోరాడాలి?

హార్దిక్ పాండ్య! అతనికి టైమ్ ఏ మాత్రం కలిసిరావట్లేదు. ఒక్కసారిగా కెరీర్, వ్యక్తిగత జీవితంలో కష్టాలు చుట్టుముట్టాయి. తానే భవిష్యత్ భారత్ కెప్టెన్ అని మొన్నటివరకు చెప్పిన బీసీసీఐ ఇప్పుడు రోహిత్‌కు కొత్త వారసుడిని ప్రకటించింది. అంతేకాదు, హార్దిక్‌ను కనీసం వైస్‌కెప్టెన్‌గా కూడా ఎంపికచేయలేదు. మరోవైపు తన భార్య నటాషాతో విడిపోవాల్సి వచ్చింది. టీ20 వరల్డ్ కప్ విజయంతో తిరిగి తన లైఫ్ మళ్లీ చక్కపడుతుందని అనుకున్న సమయంలో హార్దిక్‌కు వరుసగా ఇలా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హార్దిక్ కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించట్లేదు. దీంతో హార్దిక్ ధైర్యంగా ఉండాలని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. అయితే ఇప్పుడే కాదు, గత కొన్ని నెలలుగా



హార్దిక్ పాండ్యనే హాట్ టాపిక్‌గా మారాడు. మీడియా, సోషల్ మీడియాలో అతని గురించే చర్చ సాగింది. వన్డే వరల్డ్ కప్-2023లో గాయపడటంతో సాఫీగ సాగే అతని జీవితం మలుపు తిరిగింది. ఈ స్టార్ ఆల్‌రౌండర్ టీమిండియాకు దూరమయ్యాడు. ఆ తర్వాత శస్త్రచికిత్స చేసుకోవడంతో తిరిగి పోటీ క్రికెట్ ఆడటానికి నెలలు పాటు వేచి ఉన్నాడు. ఎట్టకేలకు తిరిగి ఫిట్‌నెస్ సాధించుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్‌ను రెండు సార్లు ఫైనల్‌కు చేర్చి, ఓ సారి ఛాంపియన్‌గా జట్టును నిలిపిన హార్దిక్ పాండ్య గుజరాత్ ఫ్రాంచైజీని వీడాడు. తిరిగి ముంబై ఇండియన్స్ గూటికి చేరాడు. అంతేగాక రోహిత్ శర్మ స్థానంలో ముంబై జట్టు పగ్గాలు అందుకున్నాడు. ఇది పూర్తిగా క్రికెట్‌కు సంబంధించిన విషయమైనప్పటికీ రోహిత్, ముంబై అభిమానులు హార్దిక్‌ను దారుణంగా మైదానంలో, బయటా అవమానించారు. ఇదిలా జరుగుతుండగా తన వ్యక్తిగత జీవితంతో ప్రకంపనలు మొదలయ్యాయి. అయినప్పటికీ ప్రేక్షకుల హేళనలు, అవమానాలు తట్టుకుంటూ మైదానంలో నవ్వుతూ ముందుకు సాగాడు. ముంబై జట్టులో సహచరుల నుంచి ఆశించినంత సహకారం లభించకపోయినా మౌనంగా ఉండిపోయాడు. టీ20 వరల్డ్ కప్‌లో తిరిగి టీమిండియా జెర్సీ ధరించాడు. తానంత విలువైన ఆటగాడు ప్రపంచ వేదికపై నిరూపించాడు. బౌలింగ్, బ్యాటింగ్‌తో భారత జట్టును ఎన్నో మ్యాచ్‌ల్లో గెలిపించాడు. 13 ఏళ్ల ప్రపంచకప్ నిరీక్షణకు తెరదించడంలో హార్దిక్ కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా విమర్శించిన వాళ్లతోనే జైకొట్టించుకున్నాడు. ఈ క్రమంలో ఫైనల్‌లో విజయానంతరం హార్దిక్ భావోద్వేగానికి గురయ్యాడు. కన్నీళ్లతో తన బాధను వెల్లగక్కాడు.

## పాత కోహ్లిని కాదు.. భయపడకండి

విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్.. భారత క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లుగా చరిత్రకెక్కారు. లెక్కలేని రికార్డులు సాధించారు. 2011 వన్డే ప్రపంచకప్ విజేత జట్టులో సభ్యులుగా ఉన్నారు. దూకుడుగా ప్రత్యర్థిపై మీదకు దూసుకెళ్లే ఈ ఇద్దరూ ఢిల్లీకి చెందినవాళ్లే. 2006లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కోహ్లి అరంగేట్రం చేసినప్పుడు గంభీర్ ఢిల్లీ యూనిట్‌లోనే ఉన్నాడు. కోహ్లి-గంభీర్ ఆదిలో మంచి మిత్రులుగా ఉన్నారు. 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తనకి వచ్చిన ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గంభీర్.. కోహ్లికి అందించాడు. 224 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంలో కోహ్లి పాత్ర కీలకమని, తొలి సెంచరీ చేసిన యువ విరాట్‌కు గంభీర్ తన అవార్డు ఇచ్చాడు. మరోవైపు గంభీర్ కోహ్లి కెప్టెన్సీలోనే తన టెస్టు కెరీర్ ముగింపు పలికాడు. అయితే ఎన్నో ఏళ్లు కలిసి క్రికెట్ ఆడిన వీరిద్దరి మధ్య గొడవల ట్రాక్ రికార్డు కూడా గొప్పగానే ఉండటం గమనార్హం. ఐపీఎల్‌లో కోహ్లి-గంభీర్ గొడవ పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. 2013, 2015లో వీరిద్దరు తీవ్ర వాగ్వాదం చేసుకున్నారు. ఇక 2023లో కోహ్లి-గంభీర్ గొడవను క్రికెట్ అభిమానులు సులువుగా మరిచిపోలేరు. లక్నో మెంటార్‌గా ఉన్న గంభీర్- ఆర్సీబీ బ్యాటర్ కోహ్లి మ్యాచ్ అనంతరం ఒకరిపైనొకరు దూసుకెళ్లారు. కాగా, ఇంతటి రచ్చ అనంతరం విరాట్ కోహ్లి, గౌతమ్ గంభీర్ తిరిగి కలిసి పనిచేయనున్నారు. రాహుల్ ద్రవిడ్ స్థానంలో గంభీర్ టీమిండియా కోచ్‌గా ఎంపికైన విషయం తెలిసిందే. శ్రీలంక పర్యటనతో గంభీర్ కోచ్ బాధ్యతలు మొదలుపెట్టనున్నాడు. అయితే లంకతో వన్డే సిరీస్‌లో కోహ్లి కూడా ఆడనున్నాడు. వీరిద్దరు తిరిగి భారత్ తరపున ఒకటిగా పోరాడనున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మళ్లీ గొడవలు ఏమైనా జరుగుతాయేమో అని అభిమానులతో సహా బీసీసీఐ పెద్దలు ఆందోళన చెందుతున్నారు. అయితే అలాంటి భయాలు, ఆందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, గతంలో గంభీర్‌తో జరిగిన గొడవలను మరిచిపోయానని బీసీసీఐకి విరాట్ కోహ్లి వివరణ ఇచ్చాడు. భారత జట్టు ప్రయోజనం కోసం ఇద్దరం కలిసి పనిచేస్తామని, అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ట్రై చేస్తామని కోహ్లి చెప్పాడు. గంభీర్‌తో ఎలాంటి విభేదాలు ఉండవని బీసీసీఐ పెద్దలకు కోహ్లి హామీ ఇచ్చాడు.




## నితీశ్ రెడ్డికి బీసీసీఐ బంపరాఫర్

శ్రీలంక పర్యటనకు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. ఊహించనట్లుగానే నయా కోచ్ గౌతమ్ గంభీర్ మార్క్ జట్టుపై స్పష్టంగా కనిపించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సీనియర్ల ఆటగాళ్లను కొనసాగిస్తూ యువకులకు అవకాశం ఇచ్చింది. జులై 27 నుంచి ప్రారంభంకానున్న మూడు టీ20ల సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్‌ను కెప్టెన్‌గా నియమించింది. జట్టులో కొనసాగుతున్నప్పటికీ హార్దిక్ పాండ్యకు సారథి బాధ్యతలు అందివ్వలేదు. వైస్ కెప్టెన్‌గానూ ఎంపికకాలేదు. ఇటీవల జింబాబ్వే పర్యటనను విజయవంతంగా ముగించిన శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయడం గమనార్హం. ఇక ఆగస్టు 2 నుంచి మొదలయ్యే మూడు వన్డేల సిరీస్‌కు రోహిత్ శర్మ సారథ్యంతో జట్టును బీసీసీఐ ప్రకటించింది. వన్డే సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య ఇద్దరూ జట్టులో లేరు. అయితే వారిద్దరిని విశ్రాంతి కోసమే పక్కనపెట్టలేదని సమాచారం. టీ20ల్లో చెలరేగే సూర్యకు వన్డే ఫార్మాట్‌లో పేలవమైన రికార్డు ఉంది. 37 వన్డేలు ఆడిన సూర్య 25 సగటుతో 773 పరుగులే చేశాడు. గత వన్డే వరల్డ్ కప్‌లో అతని ప్రదర్శనపై పెద్దఎత్తున విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు హార్దిక్ టీ20ల్లో పునరాగమనం చేసినప్పటికీ వన్డే ఫార్మాట్‌కు తగ్గట్లుగా ఫిట్‌గా లేదని తెలుస్తోంది. పది ఓవర్ల పాటు బౌలింగ్ చేసి, బ్యాటింగ్ చేసేలా సన్నద్ధమైన తర్వాతే హార్దిక్ పరిగణించాలని బీసీసీఐ చూస్తోంది. హార్దిక్ దేశవాళీ క్రికెట్‌లో తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో హార్దిక్, సూర్యను వన్డే జట్టు నుంచి తప్పించారని తెలుస్తోంది. వాళ్ల స్థానంలో ఇతరులకు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. ఇక టీ20లకు రిటైర్మెంట్ ఇచ్చిన రవీంద్ర జడేజాను వన్డేలకు కూడా పక్కనపెట్టింది. స్పిన్ ఆల్‌రౌండర్లగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్‌ను మరింత రాటుదేల్చాలని యోచిస్తోంది. అయితే బీసీసీఐ పేస్ ఆల్‌రౌండర్ కోసం ప్రత్యేక దృష్టిసారించింది. హార్దిక్‌కు ప్రత్యామ్నాయ ఆల్‌రౌండర్‌ను అతిత్వరగా సిద్ధం చేయాలని చూస్తోంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీశ్ కుమార్ రెడ్డిని బీసీసీఐ ఆల్‌రౌండర్‌గా పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన నితీశ్ జింబాబ్వే పర్యటనకు తొలుత ఎంపికయ్యాడు. కానీ గాయం కారణంగా జట్టు నుంచి తప్పుకున్నాడు. అతను పూర్తిగా కోలుకున్న తర్వాత టీమిండియాలో వీలైనంత వేగంగా తీసుకురావాలని బీసీసీఐ భావిస్తోంది.




## సూర్యకే ఓటేసిన ప్లేయర్స్!

రోహిత్ శర్మ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడంతో వైస్ కెప్టెన్ అయిన హార్దిక్ పాండ్యా జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయం అని అందరూ అనుకున్నారు. కానీ రోహిత్ స్థానంలో టీ20 సారథిగా సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యాడు. దాంతో ప్రతి ఒక్కరు షాక్ అయ్యారు. అయితే ఇద్దరిలో ఎవరిని ఎంపిక చేయాలనే విషయంపై బీసీసీఐ సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ చాలా కసరత్తులు చేసిందట. రెండు రోజుల పాటు గంటలతరబడి సుదీర్ఘ చర్చలు అనంతరం నిర్ణయం తీసుకున్నారట. ప్లేయర్స్ అభిప్రాయం కూడా తీసుకున్నారట. భారత్ మరో వారం రోజుల్లో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. జట్ల ఎంపిక కోసం బీసీసీఐ సుదీర్ఘంగా చర్చలు జరిపిందట. ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్ విషయంలో. ప్లేయర్లలో ఎక్కువ మంది సూర్యకుమార్ యాదవ్ వైపే మొగ్గు చూపారని వార్తలు వస్తున్నాయి. 'శ్రీలంక పర్యటన కోసం జట్లను ప్రకటించేందుకు బీసీసీఐ తీవ్ర కసరత్తులు చేసింది. ఆటగాళ్ల అభిప్రాయాలు కూడా తీసుకుంది. ఎక్కువమంది హార్దిక్ పాండ్యా కంటే సూర్య సారథ్యంలో ఆడేందుకు ఆసక్తి చూపారు.

## ఓ ఇంటివాడైన క్రికెటర్ దీపక్ హుడా

టీమిండియా క్రికెటర్ దీపక్ హుడా ఈనెల 15న ఓ ఇంటివాడయ్యాడు. దాదాపు నాలుగు రోజుల తర్వాత శుక్రవారం (19-07-2024) తన పెళ్లి ఫొటోలను ఇన్‌స్ట్రాగామ్‌లో షేర్ చేశాడు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల మధ్యలో వివాహం జరిగినట్లుగా పేర్కొన్నాడు. కానీ తన భార్య పేరును మాత్రం బయటపెట్టలేదు. ఫొటోల్లో మాత్రం కొత్త జంట సంతోషంగా కనిపించారు. రెడ్ కలర్ డ్రస్‌లో నవదంపతులిద్దరూ మెరిసిపోయారు. హిందూ సంప్రదాయం ప్రకారం ఇద్దరి వివాహం జరిగింది. 29 ఏళ్ల దీపక్ హుడా హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వాడు. ప్రేమికురాలిని వివాహం చేసుకునేందుకు దాదాపు తొమ్మిదేళ్లు నిరీక్షించాడు. తొమ్మిదేళ్ల నిరీక్షణ తర్వాత తమ కల నెరవేరిందని దీపక్ పేర్కొన్నాడు. కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆశీర్వాదాలతో మా హృదయాలు నిండిపోయాయని హుడా వెల్లడించాడు.



PRINTED AND PUBLISHED OWNED BY MOGHAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD. SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001.
GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFI AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL:918500425222-(FOUNDER- N.ARIF ALI).